fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 12 Issue 8 ఆగస్టు 2022



**సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి.**

**(గలతీ 5:13)**



# ప్రథమ పంక్తి...

## స్వేచ్ఛగా ఉండుటకై పిలవబడ్డాం!



బానిసలు శక్తిరహితులు. బానిసలకు అభిప్రాయ స్వాతంత్రం ఉండదు. బానిసలకు ఏమాత్రం విలువ ఉండదు. వారి జీవితం కఠినమైనది. వారికి తరచుగా కొరడా దెబ్బలు తగులుతాయి, వాత వేయబడతారు లేక క్రూరంగా బాధించబడతారు. ఏ చిన్న కారణానికైనా చంపబడతారు. ఇశ్రాయేలీయులు, ముందుగా ఐగుప్తీయులకు ఆ తరువాత అనేక ఇతర దేశాలకు బానిసలగా వెళ్లడాన్ని గురించి నిర్గమకాండం తెలియజేస్తుంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో, సమకాలీన బానిసత్వం అనబడే ఆధునిక బానిసత్వం లేక సరికొత్త బానిసత్వంలో కనీసం 38 మిలియన్ల నుండి 46 మిలియన్ల మంది వరకు ఇంకా చిక్కుబడే ఉన్నారు. వీరందరినీ మనం- ఫ్యాక్టరీలలో, కంపెనీలలో, ఇటుకల బట్టీలలో, పొలాలలో, వేశ్యా వృత్తులలో చూడగలం. దారిద్ర్యం, నిరక్షరాస్యత, నిమ్న వర్గాలలో ఉన్న అసమతుల్యతల కారణంగా ఈ ఆధునిక బానిసత్వం పొడచూపుతూ ఉన్నది.

ఈ నెలలో, 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని వేడుకగా జరుపుకోబోతున్న మనం, స్వాతంత్ర పట్టికలో మన దేశం ఎక్కడ ఉన్నదో ఒకసారి తరచి చూద్దాం. మనతోపాటు స్వాతంత్రాన్ని అనుభవించాలని కోరుకుంటూ, ఈ స్వేచ్ఛ బృందంలో ఇమడగల వ్యక్తులను అనేక మందిని మనం మన దేశంలో చూడగలం. వీరందరూ స్వాతంత్రాన్ని ఎప్పుడు అనుభవించగలరు?

ఈ బానిసత్వం కంటే మరింత చెడ్డదైన "పాప బానిసత్వం" అనే మరొక బానిసత్వం ఉన్నదనే సత్యమే చాలామందికి తెలియదు. "సాతాను అనే యజమాని యొక్క ప్రబలమైన ప్రభావం కింద పాపులు ఉంటారు" అని బైబిల్ తెలియజేస్తుంది. "లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదము (1 యోహాను 5:19). మన గొప్ప రక్షకుడైన యేసు, తన రక్తం ద్వారా, అంటే తన సొంత జీవితాన్ని సిలువపై పెట్టి చనిపోయి, మనకు ఇచ్చిన స్వాతంత్రాన్ని మనం మన దృష్టి నుండి ఎప్పటికీ దూరంగా కోల్పోరాదు! (గలతీ 3: 13). ఆయన మాటను (వాక్యాన్ని) పాటించినప్పుడు మాత్రమే మనము సత్యం (సంపూర్ణ స్వాతంత్రం) యొక్క అనుభవాన్ని తెలుసుకొనగలం (యోహాను 8:31-32). దేవుడు మనల్ని 'రమ్ము' అని ఆహ్వానించి, ఆ తరువాత మన బంధకాలను తుత్తునియలుగా చేసి, "వెళ్లి" ఇతరులను వారి బంధకాల నుండి విడిపించు అనే గొప్ప ఆజ్ఞను మనకు ఇచ్చి ఉన్నారు.

"వెళ్ళు" అనే పిలుపును అందుకున్న కొంతమంది యవ్వనస్థులైన యురోపియన్ మిషనరీలు, ఆఫ్రికా ఖండంలోని 100 ద్వీపాలలో నివసిస్తున్న బానిసలకు దైవ ప్రేమ అందించి, వారిని విమోచించాలనే నిబద్ధతను తీసుకున్నారు. ఎవరైనా ఈ ద్వీపాలకు వెళ్లాలనుకుంటే, వారికి పాస్‌పోర్టులు, వీసాలతో అవసరం ఉండదు. వారు కేవలం బానిసలై ఉంటే చాలు. ఎంతో భారం కలిగిన ఈ యవ్వన మిషనరీలు, బానిసలుగా ఆ ద్వీపాలకు వెళ్లి, అక్కడ ఉన్న నీగ్రో ప్రజల బంధకాలను తెంచి వేశారు. బానిసలైన వారికి చెవులను కుట్టించుకోవడం, 12 కొరడా దెబ్బలు తినడం తప్పనిసరి. ఈ గుర్తులే బానిసత్వానికి గుర్తులు. బైబిల్‌ను తీసుకువెళ్లడం నిషేధం కావడంతో, వారు బైబిల్ అంతటిని కంఠస్థం చేసుకున్నారు. ఆ తరువాత వారు ఆ ద్వీపాలకు వెళ్లి, మన ప్రభువైన యేసుక్రీస్తు కొరకు గొప్ప ఉత్సాహంతో 'నడిచే బైబిళ్ళు' గా మారిపోయి, నీగ్రో బానిసలను సామూహికంగా విడుదల చేశారు.

ఆధునిక బానిసత్వంలో ముందు వరుసలో ఉన్న భారతీయులను రక్షించడానికి మీలో ఎవరు ముందుకు వస్తారు? కన్నీళ్లతో వారి కొరకు ప్రార్థన చేసి, వారికి- క్రీస్తుకు మధ్య ఉన్న సందులలో ఎవరు నిలుచుంటారు? ఈ రక్షణ మిషన్‌లో మీ భాగం ఏమిటి? "దేశ ప్రజలను తిరిగి కాళ్ళ మీదకు తీసుకొని రావడానికై, మనం మొదటిగా మోకాళ్ళ మీదకు రావాలి"- బిల్లీ గ్రాహం. కాబట్టి రండి, మోకరించి ఈ దేశాన్ని ప్రభువుకై గెలుద్దాం!

– **మెర్సీ సెల్విన్** (సమాచార విభాగం)

స్వతంత్రులై యుండియు దుష్టత్వమును కప్పిపెట్టుటకు
మీ స్వాతంత్ర్యమును వినియోగపరచక,
దేవునికి దాసులమని లోబడియుండుడి. 1 పేతురు 2:16

**స్వేచ్ఛను సంరక్షించుకోవాలనుకునే దేవుడు క్రైస్తవుడు,
దైవసత్యమనే వెలిగింపును తప్పక అనుభవించాలి. – వాచ్‌మన్ నీ**

అయినను ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి
దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము,
దాని అంతము నిత్యజీవము. రోమా 6:22

**ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని ఎవ్వరూ హరించలేరు.
ఆ స్వేచ్ఛయే జీవితానికి అర్థాన్నీ, పరమార్థాన్ని కలిగిస్తుంది.
– విక్టర్ ఇ. ఫ్రాంక్ల్**

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది.
ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org**


**ప్రచురణ – సంపాదకుడు
ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్**

# FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404  Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



సువార్త చేరని భారతీయులందరికీ సువార్తను అందించే పరిచర్యలో ప్రియ భాగస్వాములైన మీ అందరికీ యేసుక్రీస్తు ప్రభువు శక్తి గల నామములో శుభాలు తెలియజేస్తున్నాను. నేను, ఈ సంపాదకీ-యాన్ని జార్ఖండ్ నుండి వ్రాస్తున్నాను. అష్షూరు, బబులోను సామ్రాజ్యాల సంధి కాలాలలో, ప్రవక్తయైన హబ్బకూకు దేవునితో సంభాషిస్తూ ఉండేవాడు. దేవుని సమాధానాలను అనుసరించి, అతని కొన్ని చిట్టి పొట్టి ఫిర్యాదులు చేసేవాడు. తన శ్రమలకు ఎప్పుడైతే దేవుడు సమాధానాలు ఇచ్చారో, అప్పుడు అతను ఆ గ్రంథాన్ని విశ్వాసగీతంతో ముగిస్తాడు.

ఆహారం కొదువుగా ఉన్న సమయాల్లో సైతం, తాను దేవునియందు నమ్మక ఉంచుతాను అనే 3:17-19 వచనాలతో హబ్బకూకు తన గ్రంథాన్ని ముగిస్తాడు. మానవునికి ఉన్న అన్ని అవసరాలలో ఆహారమే అతి ప్రధానమైనది. ఎందుకంటే ఆహారం లేకుండా ఎవరు ఎక్కువ కాలం జీవించలేరు. ఇక్కడైతే హబ్బకూకు తెలియజేసిన అన్ని అంశాలు ఆహారానికి సంబంధించినవే. అవి- అంజూరాలు, ద్రాక్షలు, ఒలీవ నూనె, పంటలు, గొర్రెలు, పశువులు. పైన ఉదహరించిన ఏ అంశాలు తనకు అందుబాటులో లేకపోయినా తాను ప్రభువు యందు విశ్వాసముంచి, రక్షకునిలో సంతోషిస్తానని హబ్బకూకు తెలియజేస్తున్నాడు. ఈ నమ్మిక ఎక్కడి నుండి వస్తుంది? సర్వాధికారియైన ప్రభువే మన బలమైనప్పుడు ఈ నమ్మిక వస్తుంది. మన జీవితాల్లో సైతం, ప్రాథమిక విషయాలు సైతం మనతో లేనప్పుడు, సర్వాధికారియైన ప్రభువే మనకు శక్తియై ఉన్నప్పుడు, ఆయనయందు మనం ఆనందిస్తూ, రక్షకుని యందు సంతోషిస్తున్నప్పుడు ఈ నమ్మిక మనకు వస్తుంది.

**విభాగ అధిపతుల రెండు రోజుల ఉపవాస ప్రార్థన**

జూన్ 16, 17 తేదిలలో నిర్వహించిన విభాగ అధిపతుల రెండు రోజులు ఉపవాస ప్రార్థనలో నేను కూడా పాల్గొన్నారు. ప్రతి కార్యాలయములోని ప్రతి కార్యనిర్వాహణాధికారీ తమ తమ బృందాలతో ఈ రెండు రోజుల ఉపవాస ప్రార్థనను కలిగి ఉన్నారు.

**శాఖ కార్యనిర్వాహణ అధికారులతో సదస్సు**

జూన్ 20వ తేదిన తమిళనాడు పాండి మొబిలైజేషన్ ఇతర కార్యనిర్వాహణాధికారులతో కలిసి నేను యువ్వనస్తుల ప్లాన్, స్త్రీల ప్రార్థన శాఖల కార్యదర్శులతో వారి భవిష్యత్తు పరిచర్య, కార్యకలాపాలు, ఇతర విషయాల గురించి సమీక్షించాము.

**కోయంబత్తూరు సమావేశాలు**

జూన్ 24, 25 తేదిలలో, ఎఫ్ఎంపిబి పరిచర్య పట్ల ఎంతో నిబద్ధత చూపిస్తున్న కోయంబత్తూరు మొబిలైజేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారితో కొన్ని దర్శన ఆధారిత ప్రణాళికలను చర్చించడం కొరకు కోయంబత్తూరు వెళ్లాను. దేశంలోని ఆత్మలను రక్షించడానికి మధ్య ఉన్న సందులలో నిలబడి ఉన్న కొంతమంది ప్రార్థన యోధులను నేను కలవడం జరిగింది. వారిలో, ఎఫ్ఎంపిబి పరిచర్య కొరకు అనేక ప్రార్థనా బృంద నాయకులను అభివృద్ధి పరుస్తున్న ఒక మాజీ మహిళా మిషనరీని కలిసి, ఆమె నుండి ఎంతో ప్రేరణను పొందాను.

**వలపరాయి సమావేశాలు**

జూన్ 26 న, వలపరాయ్‌లోని ప్రధాన సంఘమందు ఆదివారం ఆరాధనలో వాక్యాన్ని పంచుకున్నాను.

మరొక రెండు చర్చిలలో, మరో ఇద్దరు మిషనరీలు దైవ వాక్యాన్ని అందించారు. ఆ తరువాత వలపరా-య్ నాయకులతో కలిసి, పాత వలపరాయ్ చర్చి నందు హార్ధిక సమావేశం నిర్వహించబడింది. మన పరిచర్యకు అక్కడి చర్చి పాస్టర్లు ఇస్తున్న సహాయ సహకారాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయి.

**కోలాచల్ సమావేశం**

కన్యాకుమారిలోని కోలాచల్ సిఎస్ఐ చర్చి నందు జులై 2వ తేదిన ఒకరోజు రిట్రీట్ ఏర్పాటు చేయబడింది. అక్కడి పాస్టర్లు, చర్చి కమిటీ వారు ఎఫ్ఎంబిబి నాయకులు ఎంతో చక్కటి ఏర్పాట్లు చేశారు. పెద్దలకు, యవనస్థులకు, పిల్లలకు వేరు వేరు కూడికలను నిర్వహించారు.

**వార్షిక సదస్సు యొక్క సమీక్ష**

జులై 3వ తేదిన, డానిష్ పేట నందు బహుగా విస్తరించిన బేతేలు క్యాంపస్ నందు తమిళనాడు వార్షిక సదస్సు నిర్వహణలో, దేవుడు కురిపించిన అద్భుత ఆశీర్వాదాలను బట్టి కృతజ్ఞతాస్తులు చెల్లించడానికి, వార్షిక సమావేశ సమీక్షకై ఒక కూడికను కలిగి ఉన్నాము. దేవుని హస్తాలచేత చేయబడిన అనేక అద్భుతకార్యాలను ఆయా సహా-యక బృందాల వారు తెలియజేస్తున్నప్పుడు మా హృదయం, గొప్ప సంతోషం ఆనందాలతో కూడిన కృతజ్ఞతలతో నిండిపోయింది. అవును, వార్షికోత్సవ నిర్వహణ ఆశీర్వాదాలు అన్నీ దేవునివే! దేవునికే మహిమ కలుగును గాక!

**ద్రవ్య, వస్తువు విభాగ సదస్సు**

జులై 8వ తేదిన భవిష్యత్ పరిచర్య, ప్రణాళికల నిమిత్తం, ఆ విభాగ కన్వీనర్, కార్య నిర్వహణ అధికారులను కలవడం జరిగింది. ఈ బృందం ఇంజనీర్లు, లాయర్లతో నిండి ఉంటుంది. వీరందరూ భారతదేశంలోని ఎఫ్ఎంపిబి నిర్మాణ కార్యవ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉంటారు. కాబట్టి, వారందరికీ మీ ప్రార్థనా సహాయ సహకారాల అవసరం ఎంతో ఉన్నది.

**తిరుచ్చి మిషను పండుగ**

తిరుచ్చి- తంజావూరు సిఎస్ఐ డయాసిస్ వారు, మిషను పండుగను కలిగి ఉన్నారు. ఆ డయాసిస్ ప్రియ బిషప్ గారు ఆ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, దైవ వాక్యాన్ని పంచుకునే ఆధిక్యత నాకు లభించింది. దేశంలోని మూల మూలలకు సువార్తను తీసుకువెళ్లాలనే భారాన్ని కలిగి ఉన్న ఆ చర్చి నాయకులను, బిషప్ గారిని బట్టి నేను ఎంతగానో దేవుని స్తుతిస్తున్నాను.

**ఎన్ఇఎల్సి మోడరేటర్ గారితో సమావేశం**

ఫీల్డ్ నాయకులు, ఎన్ఇయల్సి సినాడ్ కార్య నిర్వహణాధికారి గారితో కలిసి, కొత్తగా నియమితులైన ఎన్ఇఎల్సి మోడరేటర్ గారిని, ఆ సినాడ్ అధ్యక్షులు గారిని జులై 15న కలవడం జరిగింది. ఎఫ్ఎంపిబి-ఎన్ఇఎల్సిల మధ్య సంతోషకర భాగస్వామ్యానికి ఇది 33వ సంవత్సరం. ఈ సమావేశం, కొత్తగా నియమితులైన నాయకులను, సంఘ నాయకులను ఎన్ఇఎల్సి వారికి పరిచయం చేయడానికి ఎంతో దోహదపడింది.

**ఏబిఏ వారితో సహాయ సహకారాల ఒప్పందం**

దేవుని చిత్తమైతే, అరుణాచల్ ప్రదేశ్లోని జిరో కొండ ప్రాంతాలలో ఉన్న అపతాని బాప్టిస్ట్ అసోసియేషన్ వారితో, మన సహాయ సహకారాల నూతన ఒప్పంద సంతకాల కార్యక్రమాన్ని ఆగస్టు 8వ తేదిన కలిగి ఉండబోతున్నాము.

**ఎన్ఇజెడ్ కుటుంబ హార్ధిక సమావేశం**

ఉత్తర ఈశాన్య ప్రాంత మిషనరీల ఆత్మీయ జీవన సదస్సును, అస్సాంలోని నహర్లాగున్లో ఆగస్టు 9 నుండి 11 వరకు కలిగి ఉండబోతున్నాము. మన మిషనరీలు, వారి కుటుంబాల ప్రయాణాల కొరకు ప్రార్థించగలరు.

దైవ పరిచర్యలో మీ సహప్రయాణికుడు



**రెవ. జాన్ బెర్లిన్. యస్.**

# దేవుని స్వాతంత్ర్య దినోత్సవం!



*నేను నీ ఉపదేశములను వెదకువాడను,*
*నిర్బంధము లేక నడుచుకొందును*
*(కీర్తన 119:45).*

ఆగస్టు 15న, మనం మన దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటున్న తరుణాన, మనపై అధికారం చెలాయించిన దేశం నుండి స్వాతంత్రం పొందిన దినం గురించి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. త్రివర్ణ పతాక ఆవిష్కరణ, దేశ భక్తి గేయాల ధ్వని, బ్రిటీషు వారి నుండి మనం ఎలా స్వాతంత్రాన్ని సాధించామో తెలుసుకోవడం, మన కొరకు చనిపోయిన స్వాతంత్ర యోధుల గురించి ధ్యానించడం, కవాతును టివిలో చూడడం, ఇవన్నీ యధావిధిగా జరిగిపోతూ ఉంటాయి. అయితే, దేశంగా మనం పొందిన స్వాతంత్ర్యం వలన మనం అనుభవించిన- రాజకీయ స్వాతంత్ర్యం, ఆరాధనా స్వాతంత్ర్యం పత్రికా స్వాతంత్ర్యం, మన ఆశలు - కలలకు అనుగుణమైన వాటిని సాధించగల స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం, ప్రజాస్వామ్య విధానంలో పాల్గొనే అవకాశం వంటివి ఇంకా మరెన్నో ఉన్నాయని తెల సుకుని, వాటిని బట్టి దేవుని స్తుతించాలి.

మనం, ఈ ఘనమైన దేశానికి లభించిన స్వాతంత్రాన్ని బట్టి కృతజ్ఞతాపూర్వక భావనతో ఆనందోత్సాహాలతో ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకను జరుపుకోవాలి. అయితే, మన ప్రభువైన యేసుక్రీస్తు అంతకంటే మహాఘనుడు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. "యేసుప్రభువు వారి "కొండ మీది ప్రసంగమే" మహాత్మా గాంధీ సత్యాగ్రహ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, భారత దేశ స్వాతంత్రానికి బాటలు వేసింది". మనం ఈ వేడుకను, భారత దేశంలో నివసిస్తున్నందుకు ఆధిక్యతగా భావించి నిర్వహించుకోవాలి. మన దేశం స్వాతంత్ర్యం పొందటానికి ఎంతో మంది చేసిన త్యాగాలను గుర్తించుకోవాలి. అయితే, యేసుక్రీస్తు ఇచ్చే స్వాతంత్రం, మరణం కంటే గొప్పది అని మరింతగా జ్ఞాపకం చేసుకోవాలి. కాబట్టి మన సంఘం వారు దేశభక్తి గీతాలను మనస్ఫూర్తిగా పాడినప్పుడు, అది మన ఆరాధనకు ప్రత్యామ్నాయం అయితే కాకూడదు. దేవునితో మనకు ఉన్న నిబద్ధతకు మూల్యంగా చెల్లిస్తూ, మనం ఈ సంతోష కృతజ్ఞతలను ప్రకటించరాదు. మనం ఈ దేశంలో జన్మించాం కాబట్టి, అందుకు కృతజ్ఞతగా మామూలుగా ఈ వేడుక జరుపుకోవాలి.

### బైబిల్‌లోని స్వాతంత్ర్య దినోత్సవం

లేఖనాల దృష్టి కోణంలో, దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు వదలి వెళ్ళడానికి సిద్ధపడమని చెప్పినప్పుడే వారు తమ స్వాతంత్రాన్ని వేడుకగా చేసుకున్నారు (నిర్గమ 12). ఇదంతా, దేవుడు ఐగుప్తీయుల మీద తెగుళ్ల తీసుకురావడం వలన, ఆ దేశం నాశనం అవ్వడం వలన, తద్వారా ఆ దేశంలో కదలిక రావడం వలన సంభవించింది (నిర్గమ 7-11). ఈ స్వాతంత్ర్యాన్ని పొందడం కోసం యాకోబు సంతానం ఏమాత్రం పోరాడలేదు, దేవుడే వారి పక్షంగా ఆ పోరాటమంతా చేశారు

ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశాన్ని వదిలి ఎర్ర సముద్రాన్ని దాటారో, అప్పుడే వారు నిజమైన స్వతంత్ర ప్రజలయ్యారు. దేవుడే వారి రాజయ్యాడు, మోషే మానవ ప్రతినిధి అయ్యాడు. దేవుడు వారికి తమ స్వంత ధర్మశాస్త్రాన్ని ఇచ్చారు. వాటిలో, దైవ రాధనకు సంబంధించిన ఆజ్ఞలు, తమ తోటి పౌరులతో నడవవలసిన విధి విధానాలు తెలియజేయబడ్డాయి. ఆ తర్వాత ఇశ్రాయేలీయులు తమ పాపాల వలన

బబులోనియులకు బానిసలు అయ్యారు. 70 సంవత్సరాల తర్వాతనే వారు యేరుషలేముకు తిరిగి వెళ్లేందుకు మాదియా - పర్షియా రాజు నుండి అనుమతి పొందారు. విడువబడిన ఇశ్రాయేలీయులు, తమ దేశాన్ని పునర్నిర్మించుకోవడం మొదలుపెట్టారు. తిరిగి వచ్చిన వారు తమ దేవాలయాన్ని, పట్టణ గోడల ను పునఃనిర్మించుకున్నారు. ఆ తర్వాత, బబులోను నుండి తిరిగి వచ్చిన వారి విశ్వాస పునరుజ్జీవం మొదలైంది.

### విశ్వాసుల స్వాతంత్ర్య దినోత్సవం

అనేక దశాబ్దాల తర్వాత అపోస్తలుడైన పౌలు, ఒక వ్యక్తి పొందవలసిన స్వాతంత్ర్యం గురించి మాట్లాడాడు. అది ఒక ప్రభుత్వం నుండి పొందవలసిన స్వాతంత్ర్యం కాదు గాని, పాపపు జీవితం నుండి పొందవల సిన స్వాతంత్ర్యం. ఈ కొత్త జీవితం యేసుప్రభువు, అపోస్తులులు, ప్రవక్తల బోధనల మీద ఆధారపడి ఉంది. నిజమైన స్వాతంత్రం, యేసుక్రీస్తుతో ఉండే వ్యక్తిగత సంబంధ బాంధవ్యంతో మొదలవుతుంది. ఎందుకంటే, "కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:3). కాబట్టి, మన స్వాతంత్ర్యం, ఇంకా చెప్పాలంటే అన్ని స్వాతంత్ర్యాలు ఆయన నుండి మాత్రమే చేకూరుతాయి. అన్ని స్వాతంత్ర్యాలకు మూలం ఆయనే. **ఆయనతో వ్యక్తిగత బంధం లేకుండా ఉండే స్వాతంత్రాలన్నీ, బంధకాలలోనికి నడిపిస్తాయి. ఎందుకంటే, నిజమైన** స్వాతంత్ర్యం మరియు పాపము కలిసి జీవించలేవు.

స్వాతంత్ర్యం-

- పాప శిక్ష నుండి విడుదల చేస్తుంది.
- మరణ భయం నుండి విడుదల చేస్తుంది.
- పాప శక్తి నుండి విడుదల చేస్తుంది.
- జీవించే దేవుని ప్రేమించి సేవించేలా చేస్తుంది.
- ప్రతి విషయానికీ దేవునిపై ఆధారపడేలా చేస్తుంది.

కాబట్టి, క్రైస్తవులందరికీ ప్రతి దినం స్వాతంత్ర్య దినమే!

### జాతీయ, ఆత్మీయ స్వాతంత్ర్యాల వేడుక జరుపుకుందాం

క్రీస్తు అనుచరులమైన మనకు యేసుక్రీస్తు ఇచ్చే స్వాతంత్ర్యం మన జాతీయ స్వాతంత్ర్యాల మధ్య అనేక సమాంతర పోలికలు ఉంటాయి. మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన సమరయోధులను ఏవిధంగా అయితే స్మరి స్తామో, అదేవిధంగా పాపం మరణం నుండి మనకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడానికి, తన కుమారుడైన యే-సుక్రీస్తును అంత్యమైన బలిగా సమర్పించిన తండ్రి-యైన దేవుని ఘనపరిచి, వేడుక చేసుకోవడానికి కూడా మనం సమయం తీసుకోవాలి.

బ్రిటిష్ రాజ్య బంధకాల నుండి పొందిన విమోచనను ఏవిధంగానైతే వేడుక చేసుకుంటామో, అదేవిధంగా దైవరాజ్య వాసులుగా చేయబడడానికై వ్యక్తిగత, ఆత్మీ-య స్వాతంత్ర్యాన్ని పొందిన విధానాన్ని బట్టి కూడా మనం వేడుక చేసుకోవాలి.

భారతీయులుగా, మనం పొందిన హక్కులను బట్టి ఏవిధంగా వేడుక చేసుకుంటామో, అదే విధంగా, దైవ స్వరూపాన్ని తిరిగి పొంది, యేసుక్రీస్తు అనుచరులుగా పొందిన అద్భుత శక్తులు, హక్కులను పొందిన వైనాన్ని బట్టి కూడా వేడుక చేసుకోవాలి.

కాబట్టి, ఈ రోజున భారతీయులుగా పొందిన స్వాతంత్రాన్ని బట్టి వేడుక చేసుకుందాం. అయితే మరి ముఖ్యంగా యేసుక్రీస్తులో పొందిన అంత్యమైన స్వాతంత్రాన్ని కూడా ఎన్నడూ మరిచిపోకుండా ఉండటం కూడా ఎంతో ముఖ్యం.

### మిషను స్వాతంత్ర్య దినోత్సవం

మనం మన లేఖన గాధలను, మన జాతీయ గాధలతో ద్వారా గమనిద్దాం. లేఖన విడుదలను, జాతీయ విడుదలతో జోడించి చూద్దాం. భారతీయులమైన మన జాతీయతను మార్చకుండానే యేసు మనల్ని రక్షించారు.

యేసు దైవ రాజ్యాన్ని బోధించారు. దైవ రాజ్యం, జాతీయ భావావేశాలకు చెందినది కాదు. అది నీతి, న్యాయ, సహనాలతో వేళ్ళూనిన సమాజ దర్శన సహితమైనది. అది, సహోదరీ సహోదరులతో కలిసి జీవించే సమాజం వంటిది. అది, దేవునిలో వేళ్ళూనిన కుటుంబం వంటిది. బలహీనులు, అణగద్రొక్కబడిన వారికి కూడా ఆ దైవరాజ్యంలో అవకాశం ఉండేలా దేవుడు చూసుకున్నారు. "మిక్కిలి అల్పులు"యైన కడు పేదల గురించి కూడా ఆయన మాట్లాడారు. అత్యంత శక్తిహీనులు, అత్యంత బలహీనులకు కూడా అత్యంత

కాపుదల, అత్యంత విలువ ఉండే సమాజాన్ని ఆయన దర్శనంగా కలిగి ఉన్నారు.
"ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకును... ఆయన నన్ను పంపియున్నాడు (లూకా 4 :18; యెషయా 61:1 ల ను చూడండి)

**దైవ రాజ్య కల:** "నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!" (మత్తయి 6:10). ఉన్నతమైన పిలుపును అనుసరించి మన జీవితాలను మన దేశం కొరకు సమర్పించుకోగల నిజమైన స్వాతంత్ర్యం మనకు ఉన్నది. అమెరికా చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన రాజకీయవేత్తయైన బెంజిమెన్ ఫ్రాంకింగ్, మనమందరం ఏదో ఒక విష-యం చేత ఏలబడుతున్నాం, అని అన్నారు. అయితే మనం, సత్యమార్గాన్ని సూచిస్తూ, నిత్య స్వాతంత్ర్యాన్ని ఇచ్చే దేవుణ్ణి ఎంచుకుందాం.
విశ్వాసులమైన మనం, దైవ చిత్తంతో నిండిన అజెండాను మరింత ముందుకు తీసుకు వెళ్ళడానికై మన స్వాతంత్ర్యాన్ని వినియోగించడానికై పిలవబడ్డాము. అది- నీ పూర్ణ హృదయంతో, మనస్సుతో, శక్తితో దేవుని ప్రేమించు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు లేక నిన్ను ఇతరులు ప్రేమించాలనుకున్నట్లే నీవు వారిని ప్రేమించుటతో పాటు, దేవుని గొప్ప ఆజ్ఞలో సైతం కనపడుతుంది. దేవుని గొప్ప ఆజ్ఞ లేక సువార్త సందేశం అనబడే ఈ ప్రేమ ద్వారానే తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును బేషరతుగా అప్పగించాడు. ఈ ప్రేమ ద్వారానే మనం దేవుడిని, ఇతరులను ప్రేమిస్తూ, ప్రపంచం అంతటికీ దాన్ని చాటి చెప్పాలి. దైవ రాజ్యం ప్రాప్తించాలి, అని ప్రార్థించడం కొరకు మాత్రమే మనం పిలవబడలేదు గానీ, ప్రపంచమంతటా ఈ దైవ రాజ్యాన్ని విస్తరింపచేయుటకై పిలవబడ్డాము.

**ఆత్మీయ స్వరాజ్యం, దేశ ప్రజలందరి జన్మహక్కు**

"స్వరాజ్యం నా జన్మ హక్కు - నేను దాన్ని పొంది తీరుతాను" అనేది లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గారి అద్భుత పిలుపు. తిలక్ గారి ఈ పిలుపు భారతీయ వాసులకు నూతన ఆలోచనలను పుట్టించి, స్వాతంత్ర్యోద్యమానికి క్రొత్త ఊపిరిలూదింది. ఆవిధంగానే ఆత్మీయ స్వరాజ్యం కూడా దేశ వాసులందరి జన్మ హక్కు. సంపూర్ణ సత్యాన్ని తెలుసుకొని ప్రతి ఒక్కరూ రక్షించబడాలని దేవుడు కోరుకుంటున్నారు. భారతీయులైన మనం ఈ దేశంలో స్వేచ్ఛగా జీవిస్తూ ఉండవచ్చు గాక! అయితే రాజకీయ, వ్యక్తిగత స్వాతంత్ర్యాలు ఉన్నప్పటికీ, క్రీస్తు లేకపోవడంచేత మన దేశ వాసులందరూ ఖైదులో ఉన్న వారందరి కంటే ఎక్కువ బంధకాలలో జీవిస్తున్నారు. మన దేశ వాసులందరూ ఈ రోజునే స్వతంత్రులు అవ్వాలని యేసు కోరుకుంటున్నారు. అవును, ఆత్మీయ స్వాతంత్ర్యమే అంత్యైక స్వాతంత్ర్యం. స్వాతంత్ర దినోత్సవ వేడుక జరుపుకుంటున్న ఈ శుభదినాన ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా, దేవుడు తన ప్రేమను ఈ దేశంపై కుమ్మరించును గాక! మన ఘనమైన దేశం, మహాఘనుడైన దేవుని పట్ల మనం తీసుకున్న ప్రతిజ్ఞాపూర్వక నిబద్ధత ప్రకారం, మనం ఉన్న ప్రదేశాలలో గొప్ప ప్రభావం చూపుతూ గొప్ప మార్పును తీసుకువద్దామా! గత ఆగస్టు 15ను బట్టి కృతజ్ఞతగా చూస్తూ, "భూమి క్రింద ఉన్న వారిలో ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగును (ఫిలిప్పి2:10) అన్న వాక్య ప్రకారం భవిష్యత్తు వైపుకు విశ్వాసంతో చూద్దాం! మన జీవితాలను దేవుని చిత్తానికి సమర్పించుకుందాం! అలా చేసినప్పుడు, భారతీ-యులందరి హృదయాలలోనూ, మనుష్యులలోనూ దేవుని నిజమైన స్వాతంత్ర్యం ఆక్రమించుకోగలదు. కీర్తనాకారుడు కీర్తనలు 33:12లో తెలియజేసినట్లు" యెహోవా తమకు దేవుడుగా గల జనులు ధన్యులు" అనే మాట త్వరలోనే నిజమవును గాక!

మీ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**– జె.జె. హారిస్**
మానవ వనరుల విభాగం -ఎఫ్ఎంపిబి

# సేవించుటకు స్వేచ్ఛ



*ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనుకుడి(గలతీ 5:1).*

*మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడుతిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్రమును శారీర క్రియకు హేతువు చేసికొనక ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి. (గలతీ 5 :13).*

### 1. క్రీస్తు మనలను స్వతంత్రులుగా చేసెను (గలతీ 5:1)

యేసుక్రీస్తు ప్రశస్త రక్తం ద్వారా మన గత పాపాలన్నీ కడిగివేయబడి మనం స్వతంత్రులుగా చేయబడ్డాము (1 యోహాను 1:7)

మనం మన గత పాపాలను ఒప్పుకున్న యెడల క్రీస్తు మనలను స్వతంత్రులుగా చేస్తారు. అయితే మనం ప్రతి పాపాన్ని ప్రత్యేకంగా ఒప్పుకోవాలి. "నేను పాపిని" అని చెప్తే మాత్రం చాలదు. మనం చేసిన ప్రతి పాపాన్ని ప్రత్యేకంగా చూస్తూ, ఆ ప్రతి పాపం కొరకు దేవుని పాపక్షమాపణ కోరుకోవాలి. అందుకే యోహాను, మనం పాపాలను తప్పక ఒప్పుకోవాలి, అని అంటాడు.

**మన దేవుడు, దయామయుడు:** "నా యొద్దకు వచ్చు వారిని నేను ఎంత మాత్రమ త్రోసివేయను" అని యోహాను సువార్త 6:37 తెలియజేస్తుంది. "దేవుడు- దయ దాక్షిణ్యపూర్ణుడు, దీర్ఘశాంతుడు, కృపా సమృద్ధి గలవాడు, ప్రేమతో నిండినవాడు, ఆయన ఎల్లప్పుడూ వ్యాజ్యమాడువాడు కాడు, నిత్యము కోపించువాడు కాడు" అని కీర్తన 103:8-10 వచనాలు తెలియజేస్తాయి. అంటే వీటి అర్థం, మనం మరలా మరలా పాపం చేయవచ్చు అని కాదు. ఉదాహరణకు, మీ ఇంటిలో బట్టలు ఉతకడానికి ఒక సబ్బు ఉందనుకోండి. మీ అమ్మగారు ఆ బట్టలను ఎంతో శ్రద్ధగా ఉతుకుతారు. ఒకవేళ ఆమె కుమారుడు ఉద్దేశపూర్వకంగా ఆ బట్టలను మురికి చేసి, వాటిని ఉతకమని తల్లిని అడిగితే ఎలా ఉంటుంది? అలాగే, యేసుక్రీస్తు మన పాపాలను కడిగివేయడానికి సిద్ధంగా ఉన్నాడు. అయితే మనం దేవుడు మనలను క్షమిస్తాడు అనే ఉదాసీన వైఖరితో మరలా మరలా పాపం చేయరాదు. ఉద్దేశపూర్వకంగా పాపం చేసే జీవన విధానాన్ని మనం వదులుకోవాలి.

యేసుక్రీస్తు మన పాపాల కొరకు సిలువపై ఒక్కసారే మృతి చెంది, మన పాపాలకు తగిన ప్రాయశ్చిత్త మూల్యాన్ని చెల్లించారు. అదేవిధంగా మనం కూడా, మన పాపాలను బట్టి ప్రతి దినం చనిపోవాలి. మనం గనక పాపాలను మరలా మరలా చేస్తూ ఉన్నట్లయితే, మనం మన పాపాలు విషయంలో మృతి చెందినట్లు కాదు.

### 2. స్థిరంగా నిలబడాలి

మరలా పాపము చేయకూడదు, అనే దృఢ నిశ్చ-యంతో స్థిరంగా నిలబడాలని దీని అర్థం. రాజైన యెహోయాకీము తన హృదయాన్ని కఠినపరుచుకొని, యిర్మీయా ద్వారా వ్రాయబడిన దైవ వాక్యాన్ని కాల్చివేసి పాపం చేశాడు అని బైబిల్ తెలియజేస్తుంది. మరొక గ్రంథంలో తన వాక్యాలు మరలా గ్రంథస్తం చేయమని దేవుడు యిర్మీయాకు సూచించాడు (యిర్మీయా 36:28). రాజు చేసిన ఈ పాపం కారణంగా, ఆ రాజ్య ప్రజలందరూ బబులోనుకి బానిసలుగా వెళ్లడం జరిగింది. ఇలా చెరగా తీసుకుపోబడిన వారిలో దాని-యేలు, హనన్య, మిషాయేలు, అజర్యాలు ఉన్నారు.

వీరు తమని తాము అపవిత్రం చేసుకోకూడదనే స్థిరమైన ఉద్దేశాన్ని కలిగి ఉన్న వ్యక్తులు. కాబట్టే దేవుడు వారిని హెచ్చించారు. అన్యుల దేశంలో పాపం చేయకూడదని దృఢ నిశ్చయాన్ని కలిగి ఉండటం వలన మాత్రమే దానియేలు, రాజు తరువాతి స్థాయికి హెచ్చింపబడ్డాడు. దానియేలు ప్రార్థన జీవితమే ఆ దేశ రాజు యెహోవాయే దేవుడు అని రుజువు చేసింది. కాబట్టే– "నా రాజ్యంలోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణుకుచుండవలె ను. ఆయనే యుగయుగములుండువాడు, ఆయన రాజ్యము నాశనము కానేరదు. ఆయన ఆధిపత్యం తుడమట్టునకుండును" అని రాజు ఆజ్ఞాపించడాన్ని దానియేలు 6:26 లో చూడవచ్చు. దానియేలు అతని స్నేహితులు బానిసలుగా బబులోనుకు వెళ్లినా, దేవుడు వారిని అక్కడ శక్తివంతమైన నాయకులుగా చేశారు. రాజైన యెహోయాకీము బానిసగా వెళ్లి, బానిసగానే చనిపోయాడు అని బైబిల్ తెలియజేస్తుంది.

### 3. మీ స్వాతంత్ర్యాన్ని, పాప వ్యవహారాలకు కాక, ఒకరి నొకరు ప్రేమించుకోవడానికి, సేవించుకోవడానికి వినియోగించండి (ఎఫెసి 5:13).

మనం స్వేచ్ఛ పొందిన వారమైనప్పటికీ మన జీవితాలు పరిశుద్ధంగా సుసంపూర్ణంగా ఉండాలి. పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడలేరు అని హెబ్రీ 12 :14 తెలియజేస్తుంది. నేను 40 సంవత్సరాల పాటు గుజరాత్ రాష్ట్రంలో మిషనరీగా పరిచర్య చేశాను. నా పరిచర్యలోని మొదటి కాలంలో అంబాపానీ గ్రామానికి చెందిన కొంతమంది క్రీస్తును అంగీకరించి, బాప్తీస్మం తీసుకున్నారు. ఇది ఆ గ్రామ పెద్దకు కోపాన్ని కలగజేసింది. దానితో అతను క్రైస్తవులు ఎవ్వరూ గ్రామ బావి నుండి నీరు చేదుకోకూడదు, అనే ఆజ్ఞ జారీ చేశాడు. దానితో కొత్త విశ్వాసులందరిలో ఆందోళన కలిగింది. తమ గ్రామంలో జరుగుతున్న ఈ చట్ట వ్యతిరేక గ్రామ పెద్ద నిర్ణయాన్ని బట్టి, వారు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని అనుకున్నారు. అప్పుడు నేను ఆ విశ్వాసులు అందరినీ సంఘంలో ఏకమనస్సుతో ప్రార్థించడానికై సమకూర్చాను. ఆ ప్రార్థన బృందంలో రంజిత్ భాయ్ అనే విశ్వాసికి ఒక దర్శనం కలిగింది. దేవుడు తన పొలంలో ఒక బావిని త్రవ్వాలని సూచించారు, అని అతను తన దర్శనాన్ని తెలియజేశాడు. విశ్వాసులందరూ ఆదర్శనానికి విధేయులై, రంజిత్ భాయ్ గారి పొలంలో బావిని త్రవ్వడం ప్రారంభించారు. వారందరూ కలిసి ఈ పని చేశారు. కేవలం పది అడుగులు త్రవ్వగానే, నీళ్లు ఉవ్వెత్తున ఉబికి వచ్చాయి. విశ్వాసులు, అక్కడి పద్ధతి ప్రకారం ఆ బావిని మట్టి, టేకు ఆకులతో అలికి, గోడ నిర్మించారు. ఇప్పుడు నూతన విశ్వాసులకు నీరు లభించింది. ఇదంతా భారతదేశం, అంబాపానీలలో మండే వేసవులు కాసే ఏప్రిల్, మే మొదటి వారాలలో సంభవించింది. ఆ సమయానికి అంబాపానీలోని బావి నీరు అడుగంటింది. గ్రామ–స్థులందరూ నీటి కొరకు 5 కిలోమీటర్లు నడిచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ, రంజిత్ భాయ్ గారి బావిలో నీరు సమృద్ధిగా ఉంటూనే ఉన్నది. ఆ సమయంలో గ్రామ పెద్ద భార్య, శ్రీమతి రంజిత్ గారి వద్దకు వచ్చి తాను సైతం బావిలో నీళ్లను చేదుకోవడానికి అనుమతించాలని కోరారు. అప్పుడు శ్రీమతి రంజిత్ గారు తన రెండు చేతులను చాచుతూ– ఆమె మాత్రమే కాదు, గ్రామస్థులందరూ తన బావిలో నీటిని చేదుకోవచ్చని తెలియజేశారు. క్రొత్త విశ్వాసులలోని ఈ అపారమైన ప్రేమ, కరుణలు కఠినమైన గ్రామ పెద్ద హృదయాన్ని కదిలించాయి. క్రైస్తవులు, ఎంతో ప్రేమ, దయగలవారు అని తెలియజేస్తూ, తాను సైతం యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలనుకుంటున్నానని గ్రామ పెద్ద తెలియ జేశారు. విశ్వాసుల ఈ ప్రేమ వలన, దేవుడు ఆ గ్రామ పెద్ద హృదయాన్ని కదిలించడం వలన, ఆ గ్రామంలో ఉన్న 40 కుటుంబాల వారు యేసుక్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. కాబట్టి, మనం కూడ ఒకరినొకరం తప్పక ప్రేమించుకోవాలి.

**– రెవ. జాన్సన్ బర్నబాస్**
ఎఫ్ఎంపిబి –మాజీ మిషనరీ.

# దేవుని పరలోక ప్రణాళిక

(సహో. సుశి ప్రభాకర్ దాస్)



"నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములే గాని హానికరమైనవి కావు" (యిర్మీయా 29:11).

తమిళ బైబిల్లో, "ఉద్దేశాలు" అనే పదాన్ని "ప్రణాళిక" అనే పదంతో భర్తీ చేయడం జరిగింది. ఉద్దేశాలు మొదట మనసులో మొదలవుతాయి, ఆ తరువాత వాటిని మనం అక్షర రూపంలోకి తెస్తాం. ఉద్దేశ్యాలు ప్రణాళికలుగా రూపుదాలుస్తాయి. త్రిత్వమై ఉన్న మన తండ్రి యొక్క ఆలోచనలు, ప్రణాళికల రూపంలో మన చేతుల్లో పెట్టబడ్డాయి. ఆ పరలోకపు తండ్రి చెక్కిన ప్రణాళికలను అమలుపరచడం కోసమే నీవు నేను ప్రేమతో పిలువబడి, వాటికై పరిగెడుతున్నాము. ఈ ప్రణాళికలను రెండుగా విభజించవచ్చు: 1. లౌకికమైనవి 2. ఆత్మీయమైనవి. దైవచిత్తానికి అనుగుణంగా మనం మన జీవితాల్ని సమర్పించుకుని, ఆయన ప్రణాళిక ప్రకారం మన జీవితాన్ని జీవించేది లౌకికమైన ప్రణాళిక. ఆ తరువాతనే, మనం మన పిల్లల్ని ఏవిధంగా పెంచాలి, వారికి ఎటువంటి విద్యను అందించాలి, వారిని ఏవిధంగా జీవితంలో స్థిరపరచాలి, ఎటువంటి ఆస్తిపాస్తులను కలిగి ఉండాలి మొదలైనవి ఉండాలి. అయితే ఇవి తప్పేమీ కావు. ఇవన్నీ సుసంపూర్తి మైన ప్రణాళికలే. ఆత్మీయమైన ప్రణాళిక, దైవ ఉద్దేశాలతో నిండి ఉంటుంది. అది దైవ రాజ్యాన్ని స్థాపిస్తూ దాని విస్తరణను గురించియై ఉంటుంది. దేవుడైతే మన కొరకు పరలోక ప్రణాళికను చెక్కి ఉంచి, ఆ ప్రకారం పరిగెత్తడానికై మనల్ని పిలిచారు.

తన తరంలో, దేవుడు చేయుమన్నంత పరిచర్యను దావీదు చేశాడు అని అపోస్తుల కార్యాలు 13:16లో మనం చూడగలం. బహుశా నా జీవితంలో నీ జీవితంలో మిగిలి ఉన్న రోజులలో మనం మన తర్వాత తరం వారికి అనుకునేంత పరిచర్య చేయలేకపోవచ్చు. అయితే దేవుని ప్రకారం మన రోజువారి జీవితంలో మనం ఏదో ఒక పని చేయగలం. భవిష్యత్తులో దేవుడు తన పరిచర్యను ఏవిధంగా పిలుస్తున్నారో మనకు ఎటువంటి ఆలోచన లేదు కాబట్టి ఈ తరంలో ఆయనకై పరిచర్య చేయడానికి పిలవబడిన మనం, ఎటువంటి అవకాశాన్ని వదులు కొనకూడదు. మనం ఆ పరలోక, దైవిక ప్రణాళికలో ఆయనతో ముడివేయబడి ఉన్నాము. ఆత్మీయ లోక, పరలోక రాజ్యంతో దైవ రాజ్య విస్తరణ ముడివేయబడి ఉన్నది. "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నీ మీకు అనుగ్రహింపబడును" అని మత్తయి సువార్త 6:33 లో యేసు ప్రభువు వారు అన్నారు. అలాగే కొలస్సీ 3:1లో "పైనున్న వాటినే వెదకుడి" అని వాక్యం తెలియజేస్తోంది.

### 1. కనిపెట్టుట

దేవుడు తన ప్రణాళికలను మన హృదయంలో నిలిపారు. దాన్ని కనిపెట్టి ఆ ప్రకారం పని చేయడానికి మనం పిలవబడ్డాము. మీలో కొంతమంది ఇప్పటికే దాన్ని కనిపెట్టి అందులో నిమగ్నమై ఉండి ఉండవచ్చు. అయితే, ఇశ్రాయేలీయుల కొరకైన ఈ ప్రవచన ప్రణాళిక యిర్మీయా కాలంలో ప్రవచించబడి, వారు యెరుషలేం నుండి చెరలోనికి కొనిపోబడి, కొంతకాలానికి తిరిగి వచ్చినప్పుడు వారికి బయలుపరచబడి ఎంతో సహాయకరమైంది. ఇశ్రాయేలీయుల కొరకైన దైవిక ప్రణాళికను దేవుడు నెహెమ్యా ద్వారా వారికి పంపించాడు. అయితే నెహెమ్యా దైవ స్వరాన్ని గాని దైవ ప్రకటన గాని ప్రత్యక్షంగా పొంది ఉండలేదు. ఏ ప్రవక్తా అతని వద్దకు వచ్చి సూచనలు ఇవ్వలేదు. అయితే, అది అతని హృదయ భారాన్ని బట్టి బయటకు వచ్చిన ప్రణాళిక. అదేవిధంగా ఎజ్రా సైతం దైవ మందిరాన్ని నిర్మించాడు. యెరుషలేం గోడలను నిర్మించిన తర్వాత, వారు ఆగక దైవ మందిరాన్ని నిర్మించారు. వారు, ప్రజల ప్రాధాన్యాలను సరిచేయడంలో ఎంతో సహాయం చేశారు. "దేవా!

మా గురించి, మా హృదయాలలో నిలిపిన ప్రణాళికలను, ఉద్దేశాలను మాకు బయలుపరచు" అనే ప్రార్థన తప్పక మనదై ఉండాలి.

మీలో కొంతమంది తమ జీవితాలలోని దైవ ప్రణాళికలను ఇప్పటికే కనుగొని ఉండి ఉంటారు. మరి కొంతమంది దానికై, దేవుని సన్నిధిలో ఎదురుచూస్తూ ఉండి ఉంటారు. దేవుడైతే ఇరువురినీ ఆశీర్వదిస్తూ ఉన్నారు. దేవుడు కొంతమందిని- ఉపదేశకులుగాను, ప్రవక్తలగాను, సువార్తి కులుగాను, సంఘాన్ని సరిదిద్దే వారిగాను నియమించారని హెబ్రీ 13:4 తెలియజేస్తోంది. ఏ ఒక్కరూ తమకు తాముగా ఏ సంస్థకూ నాయకులు కాలేరు, ప్రవక్తలు, సువార్తికులు లేక మిషనరీ అవ్వజాలరు. దేవుడే ప్రతి ఒక్క వ్యక్తినీ నియమిస్తారు. ఈ విషయం గురించి బైబిల్- "ఎవడును ఈ ఘనత తనకు తానే వహించుకొనుడు గాని, అహరోను పిలవబడినట్టుగా..." అని హెబ్రీ 5:4 స్పష్టంగా తెలి-యజేస్తోంది.

దైవ ప్రణాళికను రెండుగా చూడవచ్చు:. 1. సరళమైన మామూలు ఉద్దేశ్యం 2. వ్యక్తిగత ఉద్దేశ్యం. దైవ రాజ్య స్థాపనయే ఈ రెండింటి సర్వసాధారణ ఉద్దేశం. ఒక మనిషి అవిధేయత వలన భూమిపై జరిగిన అతి గొప్ప ఉత్పాతనం వలన కలిగినదే ఈ వ్యక్తిగత ఉద్దేశం.

దేవుడు, ప్రతి మానవునీ తన ప్రణాళిక చొప్పున సృష్టించాడు. కొంతమంది- బోధకులుగా, కొంతమంది కాపరులుగా, కొంతమంది సువార్తికులుగా, కొంతమంది మిషనరీలుగా, కొంతమంది మిషనరీల కొరకు గోజాడే ప్రార్థనా యోధుల ుగా, మరి కొంతమంది దైవ పరిచర్యకై అన్ని రకాలుగా సహాయసహకారాలుగా ఉండే వారిగా పిలవబడ్డారు. కాబట్టి ప్రతి ఒక్కరూ, "దేవా నా కొరకైన ప్రణాళికను నాకు బయలుపరిచి, మీ గొప్ప ప్రణాళికకు అనుగుణంగా ప్రవ ర్తించేలా సహాయం చెయ్యి" అని ప్రార్థించుకోవాలి.

## 2. ఆకాంక్ష

దేవుని చేత బయలుపరచబడిన ప్రణాళికను నెరవేర్చాల నే ఆకాంక్షను ప్రతి ఒక్కరూ తప్పక కలిగి ఉండాలి. ఈ ఆకాంక్ష దైవ ప్రణాళికను బట్టి మారుతూ ఉంటుంది. ఉదాహరణకు, దావీదు దైవ మందిరాన్ని నిర్మించా లనే ఆకాంక్షను కలిగి ఉన్నాడు. అది అతని ఆకాంక్ష. అయితే దైవ మందిరాన్ని సొలొమోను నిర్మించాడు. మీ మనస్సులో మెదిలే ప్రతి ఒక్క ఆలోచనా దైవ చిత్తం అయ్యి ఉండకపోవచ్చు. మీ మనస్సులో ఉబికే ప్రతి ఆలోచనను సరిగ్గా బేరీజు వేసుకొని, అవి దైవ ప్రణాళా లేక మన కోరి కలా అని ఆలోచించుకోవాలి. దైవ ప్రణాళికను మనం ఎలా తెలుసుకోగలం? మన ప్రార్థనా సమయం, మనం మన అంతరంగ ఆలోచనలు ద్వారా దైవ ప్రణాళికలను అందుకునేలా చేస్తాయి. ఉదాహరణకు -అది వారికి ఇవ్వు, ఇది చెయ్యి, ఇందులో పాల్గొను, దీనిని వదిలివేయి వంటి ఆలోచనలను దేవుడు మన మనసులో ముద్ర వేస్తారు. అయితే, అంతరంగ ఆలోచనలుపై మనం ఎన్నడూ ఆధారపడకూడదు. ఎందుకంటే అవి మనల్ని తప్పుదారి పట్టించే వాళ్ళను బట్టి కూడా సంభవిస్తూ ఉంటాయి. అందుకే, మనం మన అంతరంగ ఆలోచనలు సరైనవో కావో తెలుసుకోవడం కోసం లేఖనాలను చదివి వాటిని తెలుసుకోవాలి. దేవుడు లేఖనాల ద్వారా మనతో మాట్లాడతారు. దానియేలు, యెహెజ్కేలు గ్రంథం ద్వారా తాము చెరగా తీసుకురాబడిన సమయం గురించి అర్థం చేసుకున్నాడు. మొదటిగా మనం, మన అంతరంగ ఆలోచనల ద్వారా ఆయన ప్రణాళికను తెలుసుకోగలు గుతాము. రెండవదిగా లేఖనాల ద్వారా, మూడోదిగా ఆత్మీయ నాయకులు ద్వారా, నాలుగవదిగా పరిశుద్ధాత్మ వరాల వలన, ఆయన నడిపింపు ద్వారా ఐదవదిగా పరి స్థితుల ద్వారా ఆయన నడిపింపును తెలుసుకోగలు గుతాము. అప్పుడు పరిస్థితులు మనకు ఎంతో సహకరి స్తాయి. కొంతమంది వ్యక్తుల విషయంలో పరిస్థితులు సహకరించకపోవచ్చు. ఉదాహరణకు ఇశ్రాయేలీయులు యొర్దాను నది వద్దకు వచ్చినప్పుడు అది ఉప్పొంగి ప్రవహిస్తూ ఉంది. ఎప్పుడైతే యాజకుల కాళ్ళు ఆ నీటిని ముట్టాయో, అది వారికి దారి ఇచ్చింది. ఎప్పుడైతే మనం దేవుని పరిచర్యలో పాల్గొనాలనుకుంటామో అప్పుడు ఉప్పొంగుతున్న యొర్దాను వంటి సమస్యలు, పరిస్థితులు కూడా మనకు సహకరిస్తాయి. ఆరవదిగా దేవుడు మన అవసరాలను తీరుస్తాడు. దేవుడే గనక మనకు ప్రణాళిక ఇచ్చినట్లయితే, ఆయన మన అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, మనకు కాపుదలను కూడా ఇస్తారు అని జార్జ్ ముల్లర్ గారు అన్నారు.

**ఎ. విధేయత:** ప్రవక్తయైన యోనా, దేవుడు తనకు చెప్పినట్లుగా వెళ్లడాన్ని తిరస్కరించాడు. అయితే దేవుడు అతన్ని అలా వదిలివేయలేదు. దేవుడు మన పట్ల ఉన్న ప్రణాళికలను నిర్వహించడం కోసం మన నుండి సంపూర్ణ విధేయతను ఆశిస్తున్నారు. అదేవిధంగా దేవుడు మన జీవితాల పట్ల ఉన్న ప్రణాళికలను మనకు బహిరంగపరుస్తూ ఉంటారు. మనం ఆయనకు విధేయత

చూపిస్తున్నామా లేదా అన్నది ప్రాముఖ్యమైనది. బైబిల్‌లో మనం అనేక రకాలైన విధేయతలను చూడగలం: 1. సు-సంపూర్ణ విధేయత 2 అర్థాంగీకార విధేయత 3. అవిధే-యత. అయితే, దేవునికి విధేయత చూపడం తప్పనిసరి.

**బి. గతాన్ని మరిచిపో** (ఫిలిప్పీ 3: 11). గతానికి సంబంధించిన రెండు అంశాలను లెక్కలోనికి తీసుకోవాలి.

1. మనం సాధించిన విజయాలు 2. మన అపజయాలు

ఎప్పుడైతే మనం సాధించిన విషయాల గురించి ఆలోచిస్తామో అప్పుడు మనకు తెలియకుండానే గర్వం మనలో పొడుచూపుతుంది అపజయల గురించిన ఆలోచన వచ్చినప్పుడు - భంగపడతాము, కృంగిపోతాము, ఆత్మనూన్యత కలుగుతుంది, చెప్పలేనటువంటి ఒత్తిడికారక దిగులు వైపుకు నెట్టబడతాము. పౌలు అయితే వెనకున్న వాటిని మరిచి ముందున్న వాటికై వేగిరపడుచున్నాను అని ఫిలిప్పీ 3:13,14 లలో నొక్కి వక్కాణిస్తున్నారు.

**సి. త్యాగాలలో ఎదగాలి:** కొన్ని అంశాలను త్యాగం చేయడంలో ఎదగాలి (ఫిలిప్పీ 3:13,14)

నష్టం అనే అంశాన్ని మరిచిపోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉన్నది. ఈ రోజులలోని క్రైస్తవ సంఘాలు ఈ అంశాన్నే మర్చిపోతున్నాయి. ప్రభువు త్యాగం వల్లనే సంఘం స్థాపించబడింది. క్రైస్తవ పరిచారకుల త్యాగాల వలననే సంఘాలు నిలబడి ఉన్నాయి. నేటి సంఘాల ఎదుగుదలను ఒకసారి గమనించినప్పుడు, అవి అనేకమంది చేసిన అంత్యేక త్యాగాల వలననే అని మనం గ్రహించగలం. దేవుడు చేసిన త్యాగంతో పోల్చినప్పుడు, ఇవి కేవలం చెత్త, మన్ను అయి ఉన్నవి. నీవు బహుగా త్యాగం చేసినట్లయితే, దేవుడు తప్పక ఆదరిస్తారు.

**డి. గమ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిగెత్తాలి** (ఫిలిప్పీ 3:12) మన హృదయాల్లోకి పరిశుద్ధాత్మ దేవుడు ఇచ్చిన భారాన్ని బట్టి, మనం ప్రణాళికలు, దర్శనం వైపు తప్పక పరిగెత్తాలి. కొంతమంది ఆ గమ్యం వైపే పరిగెత్తుతారు. కొంతమంది దారితప్పి మరొకవైపుకు పరిగెడతారు. మరి నీ పరిస్థితి ఏమిటి? నీవు ఇంకా పరిగెడుతున్నావా? ఒత్తిడి, అపజయాలు మొదలైన వాటి కారణంగా గమ్యం నుండి తప్పిపోయి పరిగెడుతున్నావా? పౌలు అయితే 'తీవ్ర ఉత్సాహంతో' పరిగెడుతున్నాను అని అంటున్నారు. కొంతమంది, మొట్టమొదటిలో దైవ పరిచర్యలో ఉత్సాహంగానే ఉంటారు. సమయం గడిచేకొద్దీ వారు ఆ పరిచర్యను తప్పనిసరై చేస్తూ ఉంటారు. చివరికి, ఏమాత్రం ఆసక్తి లేకుండా అందులో కొనసాగుతూ ఉంటారు.

### 3. దేవుని ఉన్నత ప్రణాళికాభివృద్ధి

ఎప్పుడైతే మనం దేవుని పరలోక ప్రణాళికను కనుగొంటామో, అప్పుడు అనేకమైన మార్పులు, ఎదుగుదలలు, అభివృద్ధి, మన అంచనాలకు మించి జరుగుతాయి. మన ప్రార్థనలు, ఆలోచనలకు మించిన గంభీర కార్యాలను ఆయన చేస్తారు అని రోమ 11:33 తెలియజేస్తుంది. మన ప్రార్థనలకు మించిన సమాధానాలను ఆయన అనుగ్రహిస్తారు. మోషే, మండుచున్న పొదలో నుండి దైవ ప్రణాళికను అర్థం చేసుకున్నాడు. మొదట్లో అతను నిరాకరించినప్పటికీ, ఆ తర్వాత చెరలోనున్న ఇశ్రాయేలీయులను ఆ దేశం నుండి విడిపించి, ముందుకు నడిపించడానికి తనను తాను అప్పగించుకున్నాడు. ఆవిధంగా కొనసాగటం ద్వారా వారు కనాను దేశాన్ని పొందగలిగారు. అపోస్తుల కార్యలు 16వ అధ్యాయంలో, పౌలు ఆసియా ప్రాంతంలో పరిచర్య చేయాలనుకున్నప్పుడు పరిశుద్ధాత్ముడు అతన్ని అడ్డగించారు. ఎప్పుడైతే పరిశుద్ధాత్మ దేవుడు మనల్ని నడిపిస్తారో అప్పుడు మనం వృద్ధిని మాత్రమే కాదు, కొన్నిసార్లు అడ్డగించబడుతూ కూడా ఉంటాము. ఇలా ఎందుకు జరిగిందంటే, పౌలు ఐరోపా దేశంలో పరిచర్య చేయవలసి ఉన్నది కాబట్టి. అందుకనే, దేవుడు పౌలు ఆసియా దేశం వెళ్లకుండా నిలువరించారు (అ.కా.16:6,7). పౌలు తన సొంత ఆలోచనలు, ప్రయత్నాల ద్వారా మొదలుపెట్టాలనుకుంటున్న ప్రణాళికలను దేవుడు తుదముట్టించారు. దాని ఫలితంగానే లిడియా మరియు అనేకమంది దేవుని రక్షణ జ్ఞానంలోనికి వచ్చారు. దైవ ప్రణాళికకు విధేయత చూపినప్పుడు దైవ రాజ్యానికి సంబంధించిన అనేక లాభాలను అనుభవించగలుగుతాము. పేతురు జీవితంలో కూడా దేవుడు పలుమార్లు జోక్యం చేసుకొని అతని సొంత ప్రణాళికలను అడ్డుకున్నారు. ఒకటి రెండుసార్లు దేవుడు తనకు తానే ఆ పని చేశారు. మూడోసారి పరిశుద్ధాత్మ దేవుడు అతడిని ఆపివేశారు. దేవుని పరలోక ప్రణాళిక ప్రకారం మనం నడిచినప్పుడు, మన మీద, మన సంస్థల మీద మన దేశం మీద దేవుని ఆశీర్వాదాలు కుమ్మరించబడతాయి. ఎప్పుడైతే మనం దేవుని చిత్తానికి విధేయత చూపి నడుచుకుంటామో, దేవుడు మనలను మన పిల్లలను ఆశీర్వదిస్తారు. అప్పుడు మీరు కూడా చరిత్రను రచించగలుగుతారు.

*(ఈ సందేశం 2022 తమిళనాడు వార్షికోత్సవ సదస్సులో*

***సహో. సుశి ప్రభాకర్ దాస్***

*గారిచే ఇవ్వబడింది)*




## మోడరేటర్‌గా నియమితులైన
## రెవ. ఇసిలాష్ బసుమాతరి గారికి హార్ధిక శుభాకాంక్షలు

నార్తరల్ చర్చి మోడరేటర్‌గా దేవునిచే నూతన బాధ్యతలు పొందిన ఘన రెవరెండ్ ఇస్లాష్ బస్సు మాతరి గారికి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. వారు 1999 నుండి 2022 వరకు ఎన్ఇఎల్‌సి బొంగైగావ్ డయాసిస్ బిషప్‌గా వ్యవహరించారు. ఇక ఇప్పుడు - 2022 జూన్ 15న, జార్ఖండ్, దుమ్కాలోని ఎన్ఇఎల్‌సి బొండోర్జురి చర్చి మోడరేటరుగా ప్రతిష్టించబడ్డారు.

2000 సంవత్సరం నుండి ఎఫ్ఎంపిబి వారు, ఎన్ఇఎల్‌సి వారితో మంచి భాగస్వామ్య సంబంధాలను కలిగి ఉన్నారు. ఈ భాగస్వామ్య పరిచర్యలో, ఘన. రెవ. ఇసిలాష్ బసుమాతరి గారు తమ సంఘమంతటిని భాగస్వాములను చేస్తూ, సువార్త పరిచర్యను మరింత ముందుకు తీసుకువెళ్లగలరని భావిస్తున్నాము. వారి పరిచర్యా ప్రయాణంలో ఆయనకు ఎంతగానో సహకరిస్తున్న వారి సతీమణి శ్రీమతి. సాయాశ్రీ బసుమాతరి గారిని, వారి కుమారులైన- ముక్తిరాజ్ బసుమాతరి గారిని, శ్రీ సెల్వరాజ్ బసుమాతరి గారిని కూడా మా ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటున్నాము. శ్రీ బసుమాతరి గారి నాయకత్వంలో, ఎన్ఇఎల్‌సి మరింత ఉన్నత స్థాయిని అందుకోగలదని ఆశిస్తూ , దేవుని ప్రార్థిస్తున్నాం.



## మిషనరీ ప్రతిష్ట

జమ్ములోని నౌషేర ఫీల్డుకు చెందిన మన మిషనరీ, సహో. లుంజలాల్‌ను, రెవ. బోసీ డానియేల్ గారు 2022 జూన్ 26న, దైవ పరిచర్యకై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం, ఎంబిసి మఖన్ సెంటర్, లోవాడ్ జింగ్ ఘో బాప్టిస్ట్ చర్చి నందు జరగగా ఆ కార్యక్రమానికి స్థానిక పాస్టర్ గారు సంఘ పెద్దలు సైతం హాజరయ్యారు. ఎఫ్ఎంపిబి పరిచర్యకు ఎంతో విశ్వసనీయ భాగస్వాములుగా ఉంటూ, ఇప్పటికే నలుగురు మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న ఆ సంఘ పాస్టరు, సంఘ నాయకులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

– రెవ. పి. త్వాంగ్ ఖాన్సాప్,
ఎఫ్ఎంబి మొబైజేషన్ కార్యదర్శి- మణిపూర్.

## కరెంట్ షాక్ మరణం నుండి కాపుదల

హర్యాణలోని బర్వాల ఫీల్డ్ గ్రామమైన సాహులో మునీష్ అనే ఒక చురుకైన విశ్వాసి ఉన్నాడు. అతడు తన స్నేహితునితో కలిసి కరెంటు పని చేస్తూ ఉండగా, అనుకోకుండా వారిద్దరికీ కరెంట్ షాక్ తగిలింది. మునీష్ స్నేహితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మునేష్ కూడా స్పృహ తప్పిపోయాడు. అక్కడి వారందరూ అతను కూడా మరణించాడనుకున్నారు. అయితే, దేవుని కృప వలన అతను స్పృహ పొంది జీవించాడు. దేవునికి స్తోత్రం.

# బహువ సంఘ చరిత్ర

## బహువ ఫీల్డు,కాన్పూర్ ప్రాంతం

## ప్రారంభం నుండి జనవరి 2020 వరకు

రచయిత:
**శ్రీమతి. ఆగ్నెస్ ఎడ్వర్డ్**



ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఉండే బహువా, ఒక నగర పంచాయతీ పట్టణం. బహువా నగర పంచా-యతీలో 1,956 ఇండ్లు ఉన్నాయి. ఈ పట్టణంలోని అన్ని ఇండ్లకు త్రాగునీటి, మురుగునీటి వసతులు కల్పించబడ్డాయి. ప్రస్తుతానికి ఇక్కడ షెడ్యూలు తెగలకు చెందిన జనాభా లేరు.

### మన పరిచర్య

2004 ఆగస్టు 22న, ప్రాంతీయ కేంద్ర నిర్వహణాధికారి గారైన రెవ. అజర్యా రాజకుమార్ గారి ప్రార్థనలతో బహువ ఫీల్డు, పరిచర్యకై తెరవబడింది. శ్రీ ఎడ్వర్డ్ రాజాదురై గారు, శ్రీమతి జిక్కి గార్లు బహువ ఫీల్డ్‌కు పథనిర్దేశక మిషనరీలుగా పరిచర్య చేశారు. 2004 ఆగస్టులో లడ్గావ గ్రామంలో దయాసాగర్ ఫిల్మ్‌ను ప్రదర్శించగా, 60 మంది వీక్షించారు. మొట్టమొదటిలో ఆ గ్రామం నుండి ఎటువంటి స్పందన లభించలేదు. అయితే, మన మిషనరీలు నిరంతరం సువార్త పరిచర్య చేశారు. దయాసాగర్ ఫిల్మ్ కటౌళీ గ్రామంలో ప్రద ర్శించబడినప్పుడు, ప్రభుపాల్ అనే వ్యక్తి సువార్తకు స్పందించాడు. ఆయన యేసుక్రీస్తును విశ్వాసించి, మన సంఘంలో చేరారు.

పథనిర్దేశక మిషనరీ ఎడ్వర్డ్ రాజాదురై గారు ఈ విధంగా తెలియజేశారు- "అయాహ్ గ్రామంలో పటైన్ పాసి అనే కుష్ఠరోగికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. ఆ తరువాత మరొక వ్యక్తికి బోదకాలు నుండి స్వస్థత లభించింది. ఈ ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో సంభవించిన అద్భుతకార్యాల వలన అనేకమంది యేసుక్రీస్తును అంగీకరించారు".

**బహువా సంఘ పెద్ద శ్రీ రామ స్వరూప్ గారి సాక్ష్యం, ఆయన మాటలలో...**



"సుజన్‌పూర్ గ్రామస్థుడనైన నా పేరు రామ స్వరూప్. గతంలో నాకు పిల్లలు లేరు. దానితో నేను ఒక కే-జీన్నర నెయ్యిని కొని, ఒక బాబా గారిని కలవడానికి వెళ్తుండగా, మార్గమధ్యంలో నాకు మా బంధువైన మున్ని కలిసింది. నేను ఎక్కడికి, ఎందుకు వెళ్తున్నానో కనుక్కున్న ఆమె, ఫతేపూర్ సంఘానికి వెళ్లి ప్రార్థన చేయించుకోమని సలహా ఇచ్చింది. ఆమె, తన జీవితంలో సంభవించిన ఒక సంఘటనను కూడా

తెలియజేసింది. దానితో నేను ఫతేపూర్ సంఘానికి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. అప్పటికి నాకు బహువా సత్సంగ్ గురించి తెలియదు. నేను ఫతేపూర్ సంఘానికి వెళ్లేటప్పటికి, అక్కడ ఒక వ్యక్తి సంకెళ్ళతో బంధించి ఉండడాన్ని చూశాను. అతను దురాత్మ వలన భయంకరంగా ఇబ్బంది పడుతున్నాడు. మరుసటి వారం నేను అక్కడికి వెళ్లేటప్పటికి, ఆ వ్యక్తి తన సైకిల్‌పై తన భార్యను ఎక్కించుకొని రావడాన్ని గమనించాను. మూడవ వారంలో సైతం అనేక అద్భుతాలను చూశాను. ఈ అద్భుతాల ద్వారా నాకు ప్రభువునందు విశ్వాసం అధికమయ్యింది. ఆ తరువాత నా మేనకోడలు నాకు బహువా సంఘం గురించి తెలియజేసింది. 2006 లో యేసును అంగీకరించిన నేను, బహువా సంఘానికి హాజరవుతూ ఉన్నాను. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఒక స్నేహితుని అద్దె గదిలో బహువా ఆరాధన ప్రారంభమైంది. 2004 నుండి 2006 వరకు ,ఆ విధంగానే ఆరాధన కొనసాగింది.

### సంఘ ఎదుగుదల

చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి అనేకమంది బహువా సంఘ ఆరాధనకు హాజరయ్యేవారు. తమ బంధుమిత్రులలో ఉన్న అనేకమందికి స్వస్థతలు కలగాలనే ఉద్దేశంతో, వారు బాటిళ్లలో నీళ్లను, నూనెను తీసుకువచ్చేవారు. అనేకమందిగా వస్తున్నందున వారికి, ఆ గది సరిపోయేది కాదు. దానితో 2007 లో ఠాకూర్ మన్ గారి ఇంటి వద్ద మరొక గదిని అద్దెకు తీసుకుని, ఆరాధనను అక్కడకు మార్చడం జరిగింది. బహువా చర్చి నిర్మాణం వరకు ఆరాధన అక్కడే కొనసాగింది. బహువా విశ్వాసుల్లోని కొంతమంది సాక్ష్యం...

**శ్రీ.రామ క్రిషన్ గారి సాక్ష్యం:**



సర్కాండి గ్రామస్థుడనైన నా పేరు రామ క్రిషన్. 2000 సంవత్సరంలో, నా సహోదరుడు ఇచ్చిన "ప్రేమ్ సందేశ్" అనే ఒక కరపత్రికను నేను చదవడం జరిగింది. అయితే అప్పుడు నేను యేసుక్రీస్తును అంగీకరించలేదు. 2009లో, నా భార్యకు విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది. చికిత్స నిమిత్తం నేను చేసిన ఏ ప్రయత్నాలూ ఫలించలేదు. మా వదిన గారు బహువ సంఘం గురించి నాకు తెలియజేశారు. దానితో నేను ఆ సంఘానికి వెళ్లాను. ఆ రోజు ఉదయం నేను పితికిన ఆవు పాలు వెనువెంటనే విరిగిపో-యాయి. నేను చర్చికి వెళ్లి వచ్చి చూసినప్పుడు అవి బాగైపోయాయి. ఇంటికి వచ్చిన తర్వాత నా భార్య కడుపు నొప్పి కూడా పూర్తిగా మాయమైపోయింది. నా భార్యకు కలిగిన దర్శనంలో ముగ్గురు పరిశుద్ధులు ఆమె కొరకు ప్రార్థించడాన్ని ఆమె చూసింది. దానితో నేను యేసుక్రీస్తు నామము ఎంతో శక్తివంతమైనదని తెలుసుకున్నాను. ఒక నెల గడిచిపోయింది. 2009, సెప్టెంబరు 30న, నేను చర్చిలో నా విశ్వాసాన్ని బహిరంగపరిచాను. ఆ తర్వాత నాకు ఎన్నో శ్రమలు కలిగాయి. ఒకసారి, నా కంటిలోనికి ఒక నల్లపూస వెళ్లిపోయింది. దేవుడు అద్భు తంగా స్వస్థపరిచారు. మరొకసారి నా కుమార్తె బొటన వేలు మిషన్‌లోకి వెళ్లి తెగిపోయింది. 2010 ఫిబ్రవరి 11న మా ఇల్లు కాలిపోయింది. ఈ సంఘటనలలో దేవుడు మా కుటుంబాన్ని ఎంతో అద్భుతంగా కాపాడారు. కొన్ని సంవత్సరాల తర్వాత నేను మా ఇంటిని తిరిగి నిర్మించగలిగాను".

శ్రీ.రామ క్రిషన్ గారు, కొన్ని సంవత్సరాల పాటు ఎఫ్ఎంపిబి స్థానిక సువార్తికునిగా పరిచర్య చేశారు.

**కోరాకనక్ గ్రామస్థుడైన శ్రీ రామ్ స్వరూప్ గారి సాక్ష్యం..**



నేను, నా భార్యను కొన్ని ఆసుపత్రులకు తీసుకెళ్లగా, అక్కడి డాక్టర్లు ఆమెకు కొన్ని మందులను ఇచ్చారు.

అయితే రోజులు గడిచే కొలది ఆమె మరింత బలహీనురాలవ్వ సాగింది. మా కుమారుని కూడా అనేక తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వసాగాయి. వారి రువురి నిమిత్తం నేను ఎంతో డబ్బును ఖర్చు చేశాను. నేను కనీసం 50 మంది మాంత్రికుల వద్దకు వెళ్లినా ఎటువంటి ప్రయోజనం కలుగలేదు. ఒకరోజు, నా వద్దకు మా గ్రామంలోని ఒక పెద్దావిడ వచ్చింది. ఆమె నా తల్లి గారి స్నేహితురాలు. ఆమె నా భార్య ఆరోగ్యం గురించి వాకబు చేసి బహువ సంఘ ప్రార్థనకు వెళ్ళమనే సలహా ఇచ్చింది. ఆ సంఘానికి వెళ్ళినప్పుడు, తన ఆరోగ్యం ఏవిధంగా కుదుటపడిందో అనే సాక్ష్యాన్ని కూడా ఇచ్చింది. సత్సంగ్‌కు వరుసగా మూడు వారాలపాటు వెళ్ళమని సూచించింది. నేను నా భార్యను బహువ సంఘానికి తీసుకువెళ్లగా, ఆమె తన సంపూర్ణ హృదయంతో యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచింది. సంఘ పెద్ద వాసుదేవ్ గారు బైబిల్‌ను తెలుసుకోవడానికి అవసరమైన జ్ఞానం కొరకు ప్రార్థన అవసరం అని నాకు తెలియజేశారు. ఎప్పుడైతే నేను ఆవిధంగా ప్రార్థించానో, అప్పుడు నేను బైబిల్ చదువుతూ ఉండగా నాకు దైవవాక్యాలు ఎంతో చక్కగా అర్థమవ్వసాగాయి. నా విశ్వాసం కూడా ఇనుమడించింది. ప్రభువును క్రమ పద్ధతిలో అడిగి నప్పుడు, నా భార్యకు సంపూర్ణ విడుదల లభించింది. 2016 ఆగస్టు 28న, నేను నా కుటుంబ సమేతంగా బహువ సంఘంలో చేరాను. ఈ రోజుకూ మేము ప్రతి దినం ప్రార్థిస్తూ, బైబిల్‌ని చదువుతూ ఉంటాము. దేవునికి స్తోత్రం!

## సంఘము - సమాజము

శ్రీ సోను గారి వద్ద నుండి బహువ సంఘ స్థలాన్ని కొనడం జరిగింది. ఆ స్థలం 100 x 50 అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. బహువా సంఘానికి- ఖతోలి, లడ్గావ, సుజన్ పూర్, చకస్కరణ్, కోరా కనక్, వహీద్ పూర్, గౌరి, సిధవ్, భగవాన్ పూర్, సఖ, ఘాజీపూర్, రతన్ తారా, ముత్తౌర్, కర్సోవ, జమోహ్, ధరమ్ పూర్, మీరాపూర్, కాజీపూర్, రాజ్వా కా డేరా, గనీపూర్ గ్రామ-స్థులు హాజరవుతారు. వీరందరూ- చమార్, కేవత్, సాహూ, ప్రజాపతి, పాశ్వాన్ సమాజాలకు చెందినవారు.

## చర్చి నిర్మాణం

- చర్చి పేరు : మసీహ్ సత్సంగ్ భవన్, బహువ.
- శంఖుస్థాపన: 2008 జూన్
- చర్చి విస్తీర్ణం: 40 x25 అడుగులు
- పైకప్పు: ఆర్.సి.సి.
- దాత: శ్రీ నవనీధర్ గారు మరియు కుటుంబం

**ప్రతిష్టాపన వివరాలు:** బహువ చర్చిని 03.10.2010 న, రెవరెండ్ ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్ గారు ప్రతిష్టించారు. ఈ చర్చి ప్రతిష్టాపన కార్యక్రమానికి తిరునల్వేలి నుండి రెవ. ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్ గారు, వారి 10 మంది బృందం హాజరైంది. వీరితో పాటు కాన్పూర్ ప్రాంతీయ కార్యదర్శి గారైన రెవరెండ్ ఎం రాజాదురై గారి కుటుంబం, ఫతేపూర్ బ్రాడ్వెల్ క్రిస్టియన్ హాస్పిటల్‌కు చెందిన వారు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి, అప్పటి బహువ ఫీల్డు మిషనరీలైన - శ్రీ సురేష్ మాల్టో గారు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.

## సంఘ కార్యక్రమాలు, వివరాలు

బహువ సంఘంలో పరిచర్య చేసిన మిషనరీలు- శ్రీ ఎడ్వర్డ్ రాజాదురై గారి కుటుంబం, రామస్వామి జ్వరం గారి కుటుంబం, సురేష్ మాల్టో గారి కుటుంబం, పచియాబై వస్తావా గారి కుటుంబం, అనిల్ కుమార్ గారి కుటుంబం.

ప్రతి ఆదివారం నిర్వహించే ఆరాధనకు సుమారుగా 340 మంది గ్రామస్తులు హాజరవుతారు. స్థానిక సువా ర్తికులు ఆదివారపు ఆరాధనను నడిపిస్తారు. 391 మంది బహువ సంఘ సభ్యులుగా ఉంటున్నారు. వైద్పూర్, సితావ్, బడాగావ్, జమ్మూలకు చెందినవారు విశ్వాసం నుండి జారిపోయారు.

బహువా సంఘవిశ్వాసులందరూ క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు, బహువ సంఘం అత్యధికంగా విస్తరించుటకూ ప్రార్థించండి. కొత్తగా మారుతున్న- రాజకీయ, సామాజిక, మత వాతావరణం కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని నూతన విశ్వాసులు క్రీస్తు నిమిత్తం అత్యధిక మూల్యాన్ని చెల్లించవలసి వస్తూ ఉన్నది. దయతో ప్రార్థించండి.

## పథ నిర్దేశకులు

# వెలుగు రాకడ



శామ్యూల్ మెక్ ఫార్లేన్

ఆస్ట్రేలియా పై కొనలో నివసించే ప్రజలకు వారి క్యాలెండర్‌లలో జూలై మొదటి రోజు "వెలుగు యొక్క రాకడ" (కమింగ్ ఆఫ్ ద లైట్)గా ప్రముఖంగా ముద్రించబడి ఉంటుంది. టోరె-స్ స్ట్రెయిట్ ద్వీప సమాజాల వారు ప్రతి సంవత్సరం, తమ ద్వీపాలకు క్రైస్తవ్యం అడుగుపెట్టిన జులై 1 దినాన్ని వేడుకగా జరుపుకుంటారు. అది వారికి సెలవు దినం. ఆ ద్వీపాలకు "వెలుగు యొక్క రాకడ", 2021 నాటికి 150 వసంతాలను పూర్తి చేసుకున్నది. ది లండన్ మిషనరీ సొసైటీ వారు డార్న్లే ద్వీపాల తీరాలలో అడుగు పెట్టి, అక్కడ నివసించే ప్రజలకు బైబిల్‌ను పరిచయం చేశారు. ఈ ఉదంతాన్ని వేడుకగా చేసుకోవడం, టోరెస్ స్ట్రెయిట్ ద్వీపవాసుల సంస్కృతీ సంప్రదాయాలలో ఒక అంతర్భాభాగమైపోయింది. అది వారికి ప్రభుత్వ సెలవు దినం. ఆ ప్రాంతమంతా ఆ వార్షికోత్సవ సంతోష సంబరాలతో మునిగిపోతుంది.

అయితే, ఆనాడు ఆ ద్వీపంలో అడుగుపెట్టిన మిషనరీలకు సంతోష ఆనందాలు వెనువెంటనే అందలేదు. 1871 జులై 1 సంధ్య వేళకు కొంచెం ముందు, శామ్యూల్ మెక్ ఫార్లేన్, ఆర్చ్ బాల్డ్ ముర్రే అనే లండన్ మిషనరీ సొసైటీ రెవరెండ్‌లు, మరొక 8 మంది క్రొత్త కెలేడోనియన్ మిషన్ టీచర్లను తమతో కలుపుకొని డార్న్లే ద్వీపాల తీర ప్రాంతానికి చేరుకున్నారు. అది టోరెస్ట్ స్ట్రెయిట్ తూర్పు తీర ప్రాంతం. వారు కేమస్ బీచ్‌లో తమ "సర్ప్రైజ్" నౌక లంగర్లను దించి, తమకు ఎదురవ్వబోతున్న ఆశ్చర్యాద్భుతాల కొరకు ఎదురుచూడసాగారు.

అప్పుడు అక్కడ దగ్గరలోని కొండలలో నుండి దాబాద్ అనే యోధుడు ఈ బృందం రాకను గమనించి, తన వారి నందరినీ పిలిచి, పోగు చేసి, నీటి యోరననే వారిని అడ్డగించడానికి బయలుదేరాడు. మెక్ ఫార్లేన్ గారు తన బృందాన్ని ముందుకు నడిపిస్తూ ఉన్నారు. ఆయన ఆ అగ్నిపర్వత సానువులలో ఉన్న నీటి చెలకల వద్ద నడుస్తూ ఉన్నారు. భయంకర ఆకారాలలో ఉన్న ఆ ఎరూబియన్ వీరులను చూసి, ఆయన తన మోకాళ్ళపై కూర్చున్నారు. దాబాద్, బల్లాన్ని ఎత్తి ఆయనను చంపడానికి సిద్ధంగా ఉండగా, మెక్ ఫార్లేన్ గారు తన రెండు చేతులతో బైబిల్‌ని పట్టుకుని, దాబాద్ వైపు కు విసురుగా చూపించారు. ఈ సంఘటన గురించి రాస్తూ, ఆయన– "ఏ మనిషీ మేము చేసిన దానికంటే ఎన్నడూ ఏమి చేయగలడని నేను అనుకోను ,దైవ సహాయంపై ఆధారపడటానికై ఇంతకు మించినది ఏమీ లేదు". అప్పుడు అక్కడ ఒక అద్భుతం జరిగింది : తన బల్లెంతో పొడవడానికి సిద్ధంగా ఉన్న దాబాద్ అనే ఆ యోధుడు, తాను చదవలేని ఆ గ్రంథాన్ని స్వీకరించాడు. అది అతనికి వెలుగును వాగ్దానం చేసింది. అది అప్పటికి అతనికి తెలియనప్పటికీ ,టోరెస్ స్ట్రెయిట్ ద్వీపవాసుల చరిత్రలో నూతన శకానికి నాంది పలికింది. మిషనరీలు ఆ ప్రాంతానికి రాకముందు, ఈరుబ్ తెగవారు తలలకై వేటాడి వాటిని తెంచి ఆచారాన్ని కలిగి ఉండేవారు. వారు తమకు అవసరమైన పొడవాటి పడవలను కోసం పపువా న్యూ గయానీయులతో ఈ పుర్రెలతో వర్తకం చేసేవారు. వెలుగు రాకడ ,గొప్ప పండుగగా ఆచరించడానికి గల కారణం, అది శాంతి సమాధానాల

కు నెలవైన వేడుక కాబట్టి.
చంపడం పాపమని మిషనరీలు బోధించడంతో ఆదీవ్పవాసులు తమ ఆయుధాలను దించి వేశారు. పసిఫిక్ హైలాండ్ బోధకులు స్థాపించిన సంఘ, మిషను కార్యక్రమాల ద్వారా టోరిస్ట్ జల సంధిలోని ద్వీపవాసులందరూ క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. స్థానిక భాషల్లోకి బైబిల్ అనువాదం జరిగిపోయింది. ఆయాద్వీపవాసులు తమ తమ సాంస్కృతిక కళా నైపుణ్యాలు, మెళకువలు, స్థానిక వనరులతో తమ చర్చలను నిర్మించుకున్నారు.
ఆ ద్వీపవాసులకు తగిన ఆచరణీయ లాభాన్ని కూడా మిషనరీలు చూపించారు. టోరిస్ జలసంధి ద్వీపవాసులను జల రవాణా పరిశ్రమలోని వారు ఎంతగానో మోసగించేవారు. మిషనరీలు వారి వర్తక వాణిజ్యాల భేరసారాలలోబీ సహాయ సహకార సంరక్షణలో ఎంతగానో సహకరించారు. సముద్ర జీవితం జీవించే ఈరు ప్రజలకు తమ చిట్టిపొట్టి పొదలతో నిండి ఉన్న ద్వీపం పొడవాటి పొరులు తీసుకో తయారు చేసుకోవడానికి ఏమాత్రం ఉపయోగపడేది కాదు దానితో మిషనరీలు వారికి క్రొత్త పడవలు నిర్మాణంలో సహాయం చేశారు .టోరిస్ జల సంధి ద్వీపవాసులు క్రైస్తవ్యాన్ని, మిషనరీలను స్వీకరించడం , వారి జీవన విధానం లోని ప్రతి కోణంలో ఎంతో ఘనమైన ప్రభావాన్ని, మార్పును తీసుకు వచ్చింది.
కాబట్టి, ప్రతి సంవత్సరం వెలుగు యొక్క రాకడకు సంబంధించిన ఈ ముఖ్య ఘట్టాన్ని ఎంతో వేడుకగా నిర్వహిస్తారు. ఈరుబ్ బీచ్ లో జరిగిన ఆ సంఘటనను నాటకరూపకంగా ప్రదర్శిస్తూ,అన్ని సంఘాల సంఘ కార్యక్రమాలలో ఈ మహెూత్సవాన్ని నిర్వహిస్తారు. బైబిల్ పట్టణం తూర్పు తీర ద్వీప అతి పురాతన భాష అయినా మిరియం మీర్ భాషలో కీర్తనలు పాడుతూ ప్రసంగాలు చేస్తూ చేయడం ఈ ఉత్సవ లోని అంశాలు ప్రతి సంవత్సరం జరిగే ఈ కార్యక్రమం ఎంతో కదిలించేదిగా ఉంటుంది ఆత్మీపువాసుల రక్షణార్థం దేవుడు చూపిన ప్రేమ గురించి బోధకులు మాట్లాడుతూ స్తుతిగానాలు కృతజ్ఞతలు అందిస్తూ ఉండగా, అక్కడి ప్రజలు బాధాకరంగా ఏడుస్తూ, కృతజ్ఞతాస్తుతులు చెల్లించడాన్ని చూడగలం. వారు ఆ విధంగా కృతజ్ఞతా స్తుతులు చెల్లించడంలో ఏ మాత్రం తప్పులేదు. ఇదంతా సంభవించి ఎంతో కాలం గడలేదు. ఇక్కడ ఉన్న వారిలోని ప్రతి ఒక్కరి ఐదవ తరం, ఆరవతరం తాత ముత్తాతలలో ఈ తలకాయల వేట చేసిన వారే!
టూరిస్ట్ జల సంధి దీపాల నుండి ప్రధాన ఆస్ట్రేలియా ప్రధాన భూభాగం పై నివసించే వారందరూ ప్రతి సంవత్సరం జరిగే ఈ వార్షికోత్సవాలకు తప్పక హాజరవుతారు. ఆ వార్షికోత్సవంలో జరిగే నాటక ప్రదర్శన వలన ఆ ద్వీపవాసులందరికీ తమ గత చరిత్ర, వెలుగు రాకడ గురించి తప్పక తెలుస్తుంది. టీస్ త్రగై స్టేట్ కాలేజీలో టోరిస్ స్ట్రెయిట్ చరిత్రను బోధించే డెబ్ బెల్నియా గారు- "గతంలో మేము పోట్లాడుకునేవాళ్లం. ఆ తర్వాత మేము మా ఆయుధాలను విడిచి వేసాము. ఇప్పుడు మేమందరం క్షేమం. ఒకరిపై మరొకరి దాడులు లేవు. శత్రువుల గురించిన భయం లేదు. ఉదాహరణకు ,ఆహారం ద్వారా మంత్ర తంత్రాలు వేస్తారనే భయాలు కూడా లేవు. ఇప్పుడు మేమందరం ఒక సమాజంగా కూర్చుని కలిసిమెలిసి భుజిస్తాం" అని అన్నారు.
"చీకటి నుండి వెలుగు" వైపుకు తీసుకువెళ్లిన ఈ సంక్రమణం ,సువార్త శక్తి కి సాక్ష్యంగా ఉంటూ ఉన్నది. మిషన్ యొక్కవెలుగును విలువను త్యాగాలను మరో నూతన విధానంలో అభినందించగల విధంగా దేవుడైన ప్రభువైన యేసుక్రీస్తు మనకు సహాయం చేయను గాక. సిలువ పైన తన కుమారుని మరణం ద్వారా ఓటమిని చూపించిన దేవుడు నిజానికి మన అందరి కొరకు గొప్ప విజయాన్ని రచించారు ఈ విజయంతో, తన జీవితమంతా ఎవరైతే దేవుని అంగీకరిస్తారో వారందరికీ, అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ రక్షణను, పాపక్షమాపణను అందించారు. ఆ విధంగా, "జీవిత ఉషస్సు" అనే సూర్యోదయాన్ని తమ మధ్య పొందిన ప్రజలు జీవితాలు, సమాజాలు ఇకపై ఎన్నటికీ అదే విధంగా ఉండిపోవు.

– డేవిడ్ బెన్ని

**1**
**AUGUST**
**సోమవారం**

### పుట్టిన రోజు

శ్రీమతి మధుర శాంతి రమ్య రాజు, మంజ్య నాయక్. జి. , రాజా.బి. శ్రీమతి ఫ్లారెన్స్ దౌజాపా, శ్రీమతి జెబరాణి ఎబినేజర్ శాం, కృపా రక్షణ బర్రె,

## జమ్ము
## సాంబ

### డేవిడ్ అయ్యనార్ & మన్‌ప్రీత్ కౌర్

రెండు కొత్త గ్రామాలకు సువార్త. క్రీస్తు మందలో చేరిన ఇద్దరు విశ్వాసులు. 20 క్రొత్త నిబంధనలను, 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. హెర్నియా నుండి ప్రవీణ్‌కు స్వస్థత. ఔట్రీచ్ పరిచర్యలో, విశ్వాసులందరూ చురుకుగా పాల్గొంటున్నారు.

కత్లి గ్రామంలో, విశ్వాసంలో జారిపోతున్న విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. సాంబ ప్రాంతంలో చర్చిని నిర్మించడానికి స్థలం అవసరత. మన విశ్వాసులను క్రైస్తవ్యాన్ని వీడమని బెదిరిస్తున్న గ్రామ పెద్దల మారుమనస్సు కొరకు. క్రీస్తులోని విశ్వాసాన్ని బట్టి జ్యోతికి ఇబ్బందులు కలగజేస్తున్న ఆమె కుటుంబ సభ్యులు. లివర్ ఇన్ఫెక్షన్ నుండి సుంగువాలి ఫీల్డ్‌కు చెందిన తర్శమ్ స్వస్థత కొరకు. దేవుడు నేహాకు బిడ్డలు అనుగ్రహించాలని. గ్రామంలోని కొంతమంది వ్యక్తుల వలన తప్పు దారి పడుతున్న దయాని గ్రామ కమలేష్ దేవి కుటుంబం– ధైర్యంగా క్రీస్తులో నిలబడుటకు.

## హిమాచల్ ప్రదేశ్
## రెకోంగ్ పియో

### పప్పు పరాసేత్ కల్పన మల్లిక్

14 గ్రామాలకు సువార్తను ప్రకటించాం. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 51 క్రొత్త నిబంధనలను, 50 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. దేవుడు,హై బీపీ - దురాత్మబారి నుండి మన్ కుమారికి స్వస్థతను అనుగ్రహించారు. 7 గ్రామాలలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్య విజయవంతం. దైవ కృపతో- ఆత్మల రక్షణా శిక్షణ, సంఘ పెద్దల శిక్షణ, చిరు సమూహాల శిక్షణలు నిర్వహించగలిగాం. కొండ ప్రాంత ప్రయాణంలో, కొండపై నుండి జారిపడిన పెద్ద బండరాయి నుండి మన విశ్వాసులకు, అనేకమంది మిషనరీల పిల్లలకు దైవ కాపుదల. దైవ సహాయంతో, దురాత్మశక్తుల నుండి విడుదల కొరకు ఉపవాస ప్రార్థనలు నిర్వహించాం.

నిర్వహించబోతున్న- యువ్వనస్థుల, స్త్రీల, నాయకుల శిక్షణా కార్యక్రమాలు, విబిఎస్‌ల కొరకు. మన పరిచర్యకు అవరోధాలు కలిగిస్తున్న- రిబ్బ, మూరంగ్, ఇందర్, మున్నాల మారుమనసు కొరకు. కిడ్నీ సమస్య నుండి- మన్ కుమారి, బంటు, రాజ్ కుమార్‌ల స్వస్థత కొరకు.

**2**
**AUGUST**
**మంగళవారం**

**పుట్టిన రోజు**
త్వాంగ్ ఖాన్ కాప్. పి.,
శ్రీమతి కుమరె భారతి భరుడె ప్రతాప్

# పంజాబ్

## ఫజిల్క

### జెరూయేలు పాణి & జోత్స్న రాణి

రెండు కొత్త గ్రామాలకు సువార్త. రెండు ప్రదేశాలలో సామూహిక ఔట్రీచ్ పరిచర్యను నిర్వహించాం. కాలి ఇన్ఫెక్షన్ నుండి సుభాష్‌కు, దురాత్మబారి నుండి జుగేందర్ సోదరునికి దైవ స్వస్థతలు.

విశ్వాసంలో జారిపోతున్న సందీప్ సింగ్, ప్రేమ్ సింగ్‌ల పునరుజ్జీవం కొరకు. అనారోగ్యంతో మంచాన పడి ఉన్న వీరో రాణి, కీళ్లవాతంతో బాధపడుతున్న మంగత్ రామ్ స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి సందీప్ సింగ్ విడుదల కొరకు.

## బుధలాడ

### హమెూం నబ & దులాంతి రియాంగ్

ఒక కొత్త గ్రామానికి సువార్త. క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. 5 క్రొత్త నిబంధనలను పంచాం. హై బీపీ వలన వచ్చిన పక్షవాతం నుండి జస్వంత్ కౌర్‌కు స్వస్థత. యాక్సిడెంట్ నుండి హర్ భగవాన్ సింగ్‌కు దైవ కాపుదల.

ఫఫరా గ్రామంలో ప్రదర్శించబోతున్న జీసస్ ఫిల్మ్ కార్యక్రమానికి ఉన్న అవరోధాలన్నీ తొలగిపోవుటకు. ఆ గ్రామంలో ఉన్న వారందరి శారీరక, మానసిక, ఆత్మీయ విడుదల కొరకు. దేవుడు సీమ కౌర్, ముస్కాన్‌లను బిడ్డలతో ఆశీర్వదించుటకు. దురాత్మలబారి నుండి గురు-దీప సింగ్, సిమర్ కౌర్ ల విడుదల కొరకు. అన్నవాహికలో సమస్యతో బాధపడుతున్న దర్యాప్తు గ్రామ బిందర్ కౌర్ స్వస్థత కొరకు. బహు కాలంగా ఉద్యోగాలు, తగిన జీవిత భాగస్వాముల కొరకు ఎదురుచూస్తున్న విశ్వాసులను దేవుడు ఆశీర్వదించుటకు. ఈ ఆలస్యం కారణంగా విశ్వాసులు విశ్వాసం నుండి తొలగిపోకుండా ఉండుటకు.

**3 AUGUST**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
శ్రీమతి కల్పన మల్లిక్ పప్పు

# బర్నాల

## బిధాన్ హన్స్దా & పన్నూరి మొహ్లీన్

క్రీస్తును అంగీకరించిన ఎనిమిది మంది. అనారోగ్యం కారణంగా నడవలేక కూర్చోలేక పోతూ ఉండే తర్శమ్, దైవ కృపతో నడవ గలుగుతుంది. బర్నాల విబిఎస్‌కు హాజరైన 150 మంది చిన్నారులు. భర్తను కోల్పోవడం వలన నిద్రలేమితో బాధపడిన జస్వీర్ కౌర్, దైవ ప్రార్థన వలన ప్రశాంతంగా నిద్రించ గలుగుతుంది.

ధనౌల విశ్వాసులందరూ ప్రభువులో స్థిరంగా నిలబడుటకు. కుమారుని మరణంతో కృంగి ఉన్న అమృత్ పాల్ సింగ్ కుటుంబ ఆదరణ కొరకు. గర్భిణియైన గగన్‌దీప్ కౌర్ పైల్స్ సమస్య, సుఖప్రసవం కొరకు.

# మన్సా

## దెబ్బరాతో బిశ్వాస్ & మన్నా సింగ్

క్రీస్తును అంగీకరించిన 6 గురు. 4 గ్రామాలకు సువార్త. 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 2 గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య జరిగింది. మన ఫీల్డ్‌లలో నిర్వహించిన విబిఎస్‌లకు 120 మంది చిన్నారులు హాజరై సువార్తను విన్నారు. వీరిలో 45 మంది క్రొత్త గ్రామాలకు చెందినవారు. ఒక బైబిల్ పఠన బృందాన్ని ఏర్పరిచాం. 7 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ, బలహీనపడిపోయిన గురుచరణ్‌కు దైవ స్వస్థత.

ఖాయ్ గ్రామంలో జరుగుతున్న చర్చి నిర్మాణ పనులలో విశ్వాసులందరూ అన్ని విధాలుగా పాల్గొనుటకు. 9 మంది సభ్యులతో కూడిన మన ఔట్రీచ్ బృందం, దైవరాజ్య విస్తరణకై చురుకుగా పరిచర్య చేయుటకు. నూతన విశ్వాసుల గృహాల న్నిటిలో శాంతి నెలకునుటకు. క్రొత్తగా క్రీస్తును అంగీకరించిన వారందరూ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగ పరచగలుగుటకు.

**4 AUGUST**

**గురువారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి మంగైయార్కరసి బెంజమిన్,

శ్రీమతి సువిల జ్ఞానప్పు డానియేల్

## హర్యాణ

## బర్వాల

### మింటు కుంటం & సుబ్రభాగ్

మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త, క్రీస్తు అంగీకరించిన 10 మంది. 15 క్రొత్త నిబంధనలను మూడు సంపూర్ణం బైబిల్లను పంచాము. తీవ్రమైన గొంతు సమస్యతో తినడానికి త్రాగడానికి సైతం కష్టమైపోయిన సాహు గ్రామ త్రిషకు దైవ స్వస్థత. క్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించిన కుమ్హార్ తెగలోని కొన్ని కుటుంబాల వారు సంఘానికి హాజరవుతున్నారు.

సానియానా గ్రామంలో చర్చి నిర్మాణానికి స్థలం అవసరత. మన పరిచర్యకై, యవ్వనస్థులతో పరిచయాలు మరింతగా ఏర్పడుటకు– తద్వారా వారందరూ మద్యపానం, మత్తు పదార్థాల బానిసత్వం నుండి బయటపడి, ఆరాధనకు క్రమంగా హాజరవుటకు. ఖర్కారా గ్రామంలో హృద్రోగంతో బాధపడుతున్న కమల్‌కు బైపాస్ ఆపరేషన్ నిమిత్తమైన అవసరాలన్నీ తీరుటకు. ఉఖ్లాన గ్రామ మమతకు, గైబీపూర్ గ్రామ వజీందర్‌కు, మధ గ్రామ సందీప్‌కు, బర్వాల గ్రామ పవన్‌లకు తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములు లభించుటకు.

## అహ్మద్‌ఘర్ నుండి

### చౌదరి రాజేష్ & సరిత పాల్, దీప్తి లాల్ మల్లి & రేణు మా

650 మందికి సువార్త. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. 50 క్రొత్త నిబంధనలను పంచాము. 3 కొత్త గ్రామాలకు సువార్త. 2 ప్రాంతాలలో నిర్వహించిన విబియస్ కార్యక్రమాలకు సుమారుగా 130 మంది చిన్నారులు హాజరయ్యారు. క్రొత్త వారికి సువార్త అందిస్తూ, చురుకుగా పరిచర్య చేస్తున్న సువార్తికుల బృంద సభ్యులు, విశ్వాసులు. పాము కాటు నుండి ప్రీతికౌర్‌కు దైవకాపుదల.

రానున్న రోజుల్లో జరనున్న అన్ని పరిచర్యా కార్యక్రమాలు దైవ ఆశీస్సులు పొందుటకు. ఈ ఫీల్డ్‌లోని చర్చి, విశ్వాసులతో నిండుటకు. 12 రోజుల బిడ్డను కోల్పోయిన ప్రీతికౌర్ ఆదరణ కొరకు.

**5 AUGUST**
**శుక్రవారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి జోత్స్న దేవి ప్రశాంత్,
శ్రీమతి మెష్రం కల్పన వల్వి నేతాజి

# తోషం

## జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

50 క్రొత్త నిబంధనలను, 1 సంపూర్ణ బైబిల్‌ను పంచాం. విబిఎస్ కార్యక్రమానికి 7 గ్రామాలకు చెందిన పిల్లలు హాజరయ్యారు. వారి హృదయాలలో దైవవాక్యం నాటడంలో దైవసహాయం.

ఝిుండ్‌కు చెందిన విశ్వాసులు ఆరాధనకు క్రమంగా హాజరవుటకు. సువార్తను విన్న వారందరూ మనస్ఫూర్తిగా క్రీస్తును అంగీకరించుటకు. చిన్టో, జగదీష్, ఫూలో బల్వాస్‌లకు దురాత్మబారి నుండి విడుదల కలుగుటకు. ఈ ఫీల్డ్‌లో ఆత్మీయ పురోభివృద్ధి జరుగుటకు. ఆన్లైన్ ఆటల వ్యసనంలో ఎంతో ధనాన్ని పోగొట్టుకున్న వాసు విడుదల కొరకు.

# ఉత్తరాఖండ్
# బజ్పూర్

## క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర బెన్

క్రీస్తును అంగీకరించిన 12 మంది. 2 గ్రామాల వారు సువార్తకు స్పందిస్తున్నారు. 3 ప్రాంతాల్లో రాత్రి కూడికలు, 2 ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శనను నిర్వహించాము. పాడైపోయిన లివర్, తలవాపు నుండి పూజకు దైవిక స్వస్థత. మద్యపాన బానిసత్వం నుండి బల్వీందర్ సింగ్‌కు విడుదల.

నిర్వహించబోతున్న– ఔట్రిచ్, రాత్రి కూడికలు, స్త్రీల కూడికలు, పిల్లల కార్యక్రమాలకు ఎటువంటి అవరోధాలు ఎదురవకుండా ఉండుటకు. మన పరిచర్యకు అవరోధాలు కలిగిస్తున్న వ్యక్తి మారుమనసు కొరకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న గీతకు, పక్షవాతంతో ఉన్న లఖన్ సింగ్‌కు, టిబితో ఉన్న కావ్యకు స్వస్థత కలుగుటకు. దురాత్మలబారి నుండి రమావతి విడుదల కొరకు. దేవుడు, సలోమిని బిడ్డతో ఆశీర్వదించుటకు.

**6**
**AUGUST**
**శనివారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి సుదర్శని భాయ్ రవి

# మల్దన్ చౌర్

## శిశుపాల్ & అనిత

6 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన 12 మంది. 94 క్రొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 6 గ్రామాలలో రాత్రి కూడికలు నిర్వహించాం. టైఫాయిడ్ నుండి సోనా సింగ్, ఆయుష్‌లకు స్వస్థతలు. మద్యపాన బానిసత్వం నుండి బాబురామ్, బల్‌దేవ్‌కు విడుదల.

మన పరిచర్య- పిరుమదర, పత్రమ్ పూర్‌లకు విస్తరించుటకు. నిర్వహించబోతున్న- స్త్రీల శిక్షణ, ఆత్మల రక్షణా శిక్షణ కార్యక్రమాల కొరకు. శివనాథ్ పూర్, నారాయణపూర్‌లలో పరిచర్యకై క్రొత్త పరిచయాలు ఏర్పడుటకు. ఆకాష్, అనుజ్, సంగీత, రిషిపాల్, ప్రియ, కాజల్, తారావతిల రక్షణార్థం మానసిక రుగ్మత నుండి షింకూకు పూర్తి స్వస్థత కలుగుటకు.

# ఢిల్లీ
# పత్పార్ గంజ్

## పిజి క్రిస్టఫర్ & మాబెల్

ఘరోలి గ్రామానికి సువార్త. క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. 34 క్రొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 12 రాత్రి కూడికలు, 4 బైబిల్ స్టడీలు, 8 ఉపవాస ప్రార్థనలు, 4 ప్రదేశాలలో స్త్రీల కూడికలను నిర్వహించాం. 3 గ్రామాలలో నిర్వహించిన విబిఎస్ కార్యక్రమాలలో 110 మంది చిన్నారులు పాల్గొని సువార్త విన్నారు. కోవిడ్-19 తర్వాత, 2 ఏళ్లకు నిరుపేద విద్యార్థులకై నిర్వహిస్తున్న ట్యూషన్ల పునఃప్రారంభం, తద్వారా అనేకమంది ఇంగ్లీషు, ఇతర విద్యా మెళకువలను నేర్చుకుంటున్నారు. మన త్రిలోకపురి సంఘాంలో విక్కి అనే యువకుడు వాలంటీర్‌గా చేరి, పరిచర్యకు ఎంతో సహకరిస్తున్నాడు.

క్రీస్తును అంగీకరించిన 60 మంది తమ విశ్వాసాన్ని బహిరంగపరుచుటకు, ఢిల్లీ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిచర్య చేయడానికి అనేకమంది సువార్తికులు ముందుకు వచ్చుటకు. కళ్యాణ్‌పురి, సాజ్వాన్‌నగర్‌లలో ఆరాధనలు నిర్వహించుటకు మీటింగ్ హాల్స్ అద్దెకు దొరుకుటకు. మహేందర్, దేవేందర్, దేవమణిలకు పక్షవాతం నుండి, మల్లికకు థైరాయిడ్ నుండి, రవికి కీళ్లవాతం నుండి ఎలిజిబెత్‌కు టిబి నుండి స్వస్థతలు కలుగుటకు. గుడ్డి, రాణి, అనిల్, రీనా, రాఖీ, శ్యామ్‌ల కుటుంబాలలో ఏర్పడిన స్పర్థలు తొలగిపోయి, కుటుంబాలు ఏకమవుటకు.

**7 AUGUST**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
మోజెస్ మురళీధరన్. ఎస్., నరేంద్ర బహదూర్

## రాజస్థాన్

### ఖైర్తాల్

సెల్వ రాజ్ & సెల్వమ్మాళ్

టేడ్డ గ్రామంలో విబిఎస్ కార్యక్రమం శాంతి-యుతంగా నిర్వహించబడింది. 13 గ్రామాలలో రాత్రి కూడికలు నిర్వహించబడ్డాయి. 9 గ్రామాలలో పిల్లల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనేక ప్రదేశాలలో నిర్వహించబడిన స్త్రీల, సంఘ పెద్దల శిక్షణా కార్యక్రమాలకు దైవాశీస్సులు.

టేడ్డ, మీర్ కా బస్సీలలోని యవ్వనస్తులు పెద్దలు తమ తమ గ్రామాల్లో నిర్వహించబోతున్న ఆత్మల రక్షణా కార్యక్రమంలో పాల్గొనుటకు. తిర్నోలీలోని ఆరాధనకు హాజరవుతున్న రెండు కుటుంబాల రక్షణార్థం. నిర్వహిస్తున్న రాత్రి కూడికలకు మూడు విశ్వాసుల కుటుంబాలు క్రమంగా హాజరవుటకు.

### ఖాజూవాల

వి.కుమార్ & పాట్రీషియ

దైవ కృపతో 3 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన 5 గురు. 5 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 5 గురికి వ్యక్తిగత సువార్త. తవానియ కాలనీలో నిర్వహించిన విబిఎస్ కార్యక్రమానికి అనేకమంది పిల్లలు హాజరయ్యారు.

నిర్వహించబోతున్న- విబిఎస్, రాత్రి కూడికలు, వ్యక్తిగత సువార్త, బైబిల్ స్టడీలు, ఫాలో అప్ పరిచర్య, ఔట్రీచ్ కార్యక్రమాలు, పిల్లల బోధనా తరగతులు, ఆరాధనలకు దైవాశీస్సుల అవసరత. లవ్‌ప్రీత్‌కు తగిన ఉద్యోగం లభించుటకు, సువార్తకు స్పందిస్తున్న అతని పెండ్లి కుమార్తె. మన మిషనరీ ఇంటి యజమానుడైన సుఖదేవ్ సింగ్ కుటుంబ రక్షణార్థం.

## సింహం నోటి నుండి తప్పించబడ్డాడు

ఉత్తరాఖండ్‌లోని దినేష్‌పూర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన శ్రీలంక అనే గ్రామంలో రెహ్మాన్ అనే విశ్వాసి నివసిస్తున్నాడు. అతను ఒకరోజు అడవి గుండా ప్ర-యాణిస్తున్నప్పుడు అతనికి ఒక సింహం ఎదురైంది. దానితో అతను దగ్గరలోని ఒక పెద్ద చెట్టును ఎక్కి ప్రార్థించసాగాడు. ఆ సింహం అతడిని చంపి తినాలనే ఉద్దేశంతో, చాలాసేపు వరకు ఆ చెట్టు కిందనే అతని కోసం ఎదురు చూసింది. చివరికి కొంతమంది వ్యక్తులు ఆ ప్రదేశానికి వచ్చి, సింహాన్ని పారద్రోలి అతడిని రక్షించారు.

**8 AUGUST**

**సోమవారం**

**పుట్టిన రోజు**

ఆంధ్రూస్ జవహర్, శ్రీమతి హెప్సిబ ఆంధ్రూస్, శ్రీమతి మహల షీలాబెన్ పడ్వి సామాలియ

# అనూప్‌షుర్

## పౌలస్ బర్జో &బినీత టొప్పో

2 గ్రామాలకు సువార్త. క్రీస్తు మందులో చేరిన ఇద్దరు విశ్వాసులు. 28 కొత్త నిబంధనలను, నాలుగు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. క్రమబద్ధంగా నిర్వహించబడుతున్న 13 బైబిల్ స్టడీ తరగతులు. నాలుగు రాత్రి కూడికలు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతున్నాయి. 10,12 వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరైన మన విశ్వాసుల పిల్లలందరికీ మంచి మార్కులు లభించాయి.

దేవుడు, ఈ ఫీల్డ్‌లో మన పరిచర్యకు అనేక ఆత్మలను అప్పగించుటకు. చేతిలో, ఛాతిలో లింఫోమా క్యాన్సర్‌తో బాధపడుతున్న జుఫాబాయికి, మానసికరుగ్మతతో బాధపడుతున్న లాలాసింగ్‌కు, పసరతిత్తిలో రాళ్లతో బాధపడుతున్న వీర్‌పాల్ కౌర్, విందర్ కౌర్‌ల స్వస్థత కొరకు. దేవుడు, మన విశ్వాసుల పిల్లలందరికీ తగిన జీవిత భాగస్వాములను ఇచ్చుటకు.

# అజిత్‌షుర్

## జైబీర్ సింగ్ &దేవి రాణి

అత్యాసక్తితో కొత్తనిబంధన గ్రంథాలను అందుకున్న 50 మంది. ఫాలోఅప్ పరిచర్య, రాత్రి కూడికలు, బైబిల్ పఠన బృందాలను విజయవంతంగా కొనసాగిస్తున్నాము. మూత్రాశయాల వైఫల్యంతో బాధపడిన ఏళ్ల 7 జై, అతని తండ్రి కన్న ప్రార్థనతో శస్త్ర చికిత్స విజయవంతం. గొంతులోని గ్రంథుల వాపుకు ప్రార్థన చేసుకుని, నూనె రాసుకోవడం ద్వారా లతాదేవికి దైవ స్వస్థత. తీవ్రమైన జ్వరం వలన అంకిత్‌కు, ప్లేట్‌లెట్స్ సంఖ్య విపరీతంగా క్షీణించింది, అతని తల్లి ఉపవాస ప్రార్థన ద్వారా దైవ స్వస్థత.

విబిఎస్ కార్యక్రమాలకు హాజరైన పిల్లలందరూ దేవుని స్వంత రక్షకునిగా అంగీకరించుటకు మరియు వారి కుటుంబాలు సైతం దేవుని తెలుసుకొనుటకు. దురాత్మబారి నుండి పుల్లీ దేవికి దైవిక విడుదల. పోలీసు ఉద్యోగ శిక్షణకై సిద్ధపడుతున్న కాంచన కొరకు. గర్భాశయ సమస్యతో బాధపడుతున్న మంజుదేవి స్వస్థత కొరకు.

**9 AUGUST**
**మంగళవారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి జోసఫిన్ షీబా జీవనందన్

## ఉత్తరప్రదేశ్

## గోండ చిన్నారుల వసతి గృహం

### ఓం ప్రకాష్ గుప్త & తుంప చౌదరి

బోర్డు పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. గోండా హాస్టల్‌లో, చేతి పంపు నిర్మాణ పని విజయవంతంగా పూర్తయింది.

వేసవి సెలవుల అనంతరం తిరిగి వచ్చిన విద్యార్థులందరూ విద్యపై దృష్టిని నిలుపుటకు. లక్నో ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతున్న గోండా స్థల వివాదంలో దైవ సహాయం కొరకు. నత్, కచి తెగవారినందరినీ దేవుని కొరకు గెలవగలుగుటకు.

## భర్వాన

### సురేష్ మాల్వో & ప్రేమలత

8 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన 10 మంది. 105 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 22 గ్రామాలకు ఫాలో పరిచర్య చేశాం. 4 ప్రదేశాలలో సామూహిక అవుట్‌రీచ్ పరిచర్య నిర్వహించాం. 2 సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించాం. 29 ప్రదేశాలలో విబిఎస్ కార్యక్రమాలను నిర్వహించగా, 448 మంది చిన్నారులు పాల్గొన్నారు. చిరు సమూహ బైబిల్ పఠనాలను, ప్రార్థనలను క్రమంగా నిర్వహిస్తూ ఉన్నాం. 3 ప్రదేశాలలో బోరు బావులు నిర్మాణం పూర్తి అయ్యింది. ఆటో ప్రమాదం నుండి విజయ్ కుమార్‌కు దైవకాపుదల.

విబిఎస్‌ల ద్వారా చిన్నారుల హృదయాలలో నాటిన దైవ వాక్య విత్తనాలు ఫలభరితం అవుటకు. ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి మన స్థానిక సువార్తికుని భార్య ఆర్తికు, తల గాయం నుండి మన స్థానిక సువార్తికుడు జయకరణ్ భార్య రాధకు, క్యాన్సర్ నుండి తేజ్ సింగ్‌కు, మెదడులో టిబి నుండి రీనాకు స్వస్థతలు కలుగుటకు. దేవుడు జగ్‌రాం కుటుంబాన్ని బిడ్డలతో ఆశీర్వదించుటకు.

**10 AUGUST**

**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

శ్రీమతి సన్మత మనోహర్ థానే, ఓంప్రకాష్

## ఝునిర్ఝాక్

### సమరేంద్ర సింగ్ &సుస్మిత

దైవ కృపతో 12 గ్రామాలకు సువార్త. క్రీస్తు మందలో చేరిన నలుగురు విశ్వాసులు. 450 కొత్త నిబంధనలను, 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 22 గ్రామాలలో నిర్వహించిన విబిఎస్ కార్యక్రమాలకు అనేకమంది అవిశ్వాసులు, వారి పిల్లలు పాల్గొన్నారు. భీకర యాక్సిడెంట్ నుండి ఆషారామ్ అల్లునికి దైవకాపుదల. భభన్‌పూర్, భదవాల్ చర్చిల ఆవరణలలో రెండు బోరు బావులను నిర్మించాం. మూడు ప్రదేశాలలో సత్సంగ్ కార్యక్రమాల నిర్వహణ. భోలానగర్ ఆరాధనకు, కరీయన్‌వాల గ్రామం నుండి కొత్తగా హాజరవుతున్న మూడు కుటుంబాలు.

జోగి, బంజారా సమాజాల వారు సామూహికంగా దేవుని అంగీకరించుటకు. ఇటీవలే భర్తను కోల్పోయిన కాంతి, కుటుంబ ఆదరణ కొరకు. విబిఎస్‌ల ద్వారా 800 మంది పిల్లలను చేరుకోవాలనే ప్రణాళిక విజయవంతం అవుటకు. ఈ ఆర్థిక సంవత్సరంలో 200 మందిని క్రీస్తుకై గెలుచుటకు. పసరతిత్తిలో రాళ్లతో బాధపడుతున్న రాణి, మానసికరుగ్మతతో బాధపడుతున్న పూజ స్వస్థత కొరకు.

# మధ్యప్రదేశ్

## దబ్ర

### సతికాంత్ పరిచ్ఛ &సాగరిక ప్రధాన్

ఒక గ్రామంలో దైవ ప్రేమను ప్రకటించాము, దాదాపుగా 250 మంది సువార్తను విన్నారు. ఒక వ్యక్తి క్రీస్తును అంగీకరించాడు. 400 కొత్త నిబంధనలను ఒక సంపూర్ణ బైబిల్‌ను పంచాం. విశాల్ బాతమ్ అతని భార్య తమ జీవితాలను దైవ సేవకై సమర్పించుకున్నారు. ఈ ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ జరుగుతున్నప్పటికీ, పరిచర్యకు ఎటువంటి ఆటంకాలూ ఏర్పడలేదు.

ధాయ్, సుల్తాన్‌పూర్ విశ్వాసులలో విశ్వాస పునరుజ్జీవం కొరకు. సంతోష్, అతని భార్య దైవ పరిచర్యకు తమ జీవితాలు అర్పించుకొనునట్లు. వివాహానంతరం, 9 సం॥రాలుగా బిడ్డలకై ఎదురుచూస్తున్న దీపక్ దంపతులు. భారీ వర్షాల కారణంగా నిలిచిపోయిన ప్రేమనగర్ చర్చి నిర్మాణం, బోరు బావి నిర్మాణ పనులు పునః ప్రారంభం కొరకు.

11
AUGUST
గురువారం

## పన్వేమల్

### భాగ్ సింగ్ ఎం. & వసావ యెమెన్

క్రీస్తును అంగీకరించిన 6 గురు. 8 గ్రామాలకు సువార్త. 12 గ్రామాలలో విబియస్‌లు నిర్వహించగా, 512 మంది చిన్నారులు పాల్గొన్నారు. మంద్ని గ్రామంలో క్రీస్తును అంగీకరించిన 28 మంది ప్రార్థన చేసి, నూనె రాయగా స్మితియా దాదా వెన్నులో ఉన్న కణితి మాయమయ్యింది. ఘతియ, సప్ ఖడ్కి, ఉబర్ వేద, కవ్డి, తీమ్లా గ్రామాలలోని సువార్త వ్యతిరేకుల మారుమనస్సు కొరకు. కిడ్నీలు విఫలమై, మరణపుటంచులలో ఉన్న జిమ్రా దాదా స్వస్థత కొరకు.

## నేపా నగర్

### జుబరాజ్ బర్ధన్ & షీబ జాస్మిన్

2 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన 6 గురు. రెండు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. నాలుగు రోజులుగా తీవ్రమైన ఎక్కిళ్ళతో బాధపడిన నంది కిషోర్‌కు ప్రార్థించిన వెంటనే స్వస్థత. ఒళ్లంతా పుండ్లతో బాధపడుతున్న తన కుమారుని కొరకు సలిత ప్రార్థించగా దైవ స్వస్థత కలిగింది.

విశ్వాసంలో జారిపోతున్న సోనార్ భాయ్ పునరుజ్జీవం కొరకు. దేవుడు ఈ సంవత్సరం, పంటల కొరకు మంచి వర్షాలను ఇచ్చునట్లు. హృద్రోహం నుండి గెండాలాల్ తల్లి గారికి, గోపాల్ కుబీలివర్ వాపు నుండి సింగ్లు బాబాకు స్వస్థతలు కలుగుటకు

## ఈ ఫీల్డు నుండి లేచిన మొట్టమొదటి మిషనరీ

ఢిల్లీలోని పత్పార్ గంజ్ ఫీల్డ్ మిషనరీ పొరుగు ఇంటి వారికి కృష్ణవేణి అనే కుమార్తె ఉన్నది. పత్పార్ గంజ్ ఫీల్డులోని ఎఫ్ఎంపిబి మిషనరీ పరిచారకులు ఢిల్లీ ప్రార్థనా బృంద నాయకుల ద్వారా, ఆ కుటుంబం 6 సంవత్సరాల క్రితం క్రీస్తును అంగీకరించింది. యేసును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన తర్వాత, ఆ కుటుంబం అంతా అనేక సమస్యల నుండి విడుదల పొందింది. కృష్ణవేణి, నశించిపోతున్న ఆత్మలకు రక్షణ సువార్త అందించాలనే మిషనరీ పిలుపును కలిగి ఉన్నది. 2022, జూన్ 13- 14 తేదిలలో ఎఫ్ఎంపిబి వారి మిషనరీ ఇంటర్వ్యూకై కృష్ణవేణి అప్లై చేసుకుని ఉన్నది. ఆ ఇంటర్వ్యూలో ఎంపికయ్యింది. ఆ విధంగా త్రిలోకపురి సంఘం, తమ సంఘ మొట్టమొదటి మిషనరీయైన కృష్ణవేణిని దైవ సేవకై పంపించడానికి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేవునికి స్తోత్రం.

**12**
**AUGUST**
**శుక్రవారం**

## పుట్టిన రోజు

శ్రీమతి జ్యోతి మేరి హెలెన్ మంగుంట, మతియాస్

# పల్

### మహేంద్రన్ & పుష్పమ్

6 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. రెండు కొత్త నిబంధనలను పంచాం. వ్యవసాయం నిమిత్తం 8 ఎకరాలను కొనడంలో, రాజుకు దైవ సహాయం. తల చిట్లడం నుండి అంజలికి, ఒళ్లంతా సెగ గడ్డల నుండి మునిబెన్‌కు దైవ స్వస్థతలు. 3 రోజులుగా కనిపించకుండపోయిన రేనాభాయ్ మేక, ప్రార్థన వలన తిరిగి వచ్చింది.

మన ఆమాబని విశ్వాసులు ఆరాధనకు హాజరవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్న ఫారెస్ట్ రేంజర్ మారుమనస్సు కొరకు. కుడి కాలిలో కణితితో బాధపడుతున్న అర్జున్ స్వస్థత కొరకు. పేదరికంలో జీవిస్తున్న సఖియా దేవ్ గ్రామస్తులకు దేవుడు భూమి పట్టాలు అనుగ్రహించుటకు.

# ఖాల్వ

### బినీత్ ప్రసాద్ బర్దన్ & ఆమోజిత

2 గ్రామాలకు సువార్త. 25 కొత్త నిబంధనలను పంచాం. క్రీస్తును అంగీకరించిన 41 మంది. 2 గ్రామాలలో చేసిన ఫాలోఅప్ పరిచర్యలో, 80 మంది సువార్తకు స్పందించారు. తీవ్ర వ్యతిరేకతల మధ్య- చార్ఖేడా, బాడా, దాగడ్ కుట్ బిచ్, మొహోల గ్రామాలలో అవుట్ రీచ్ పరిచర్య జరిగింది. దాగడ్ కుచ్ గ్రామంలో చిరు ప్రార్థనా సమూహాన్ని ఏర్పాటు చేశాం. అండాశయ కణితితో బాధపడిన ఊర్మిళకు స్వస్థత. వారి ఇంటి వద్ద నిర్వహించిన ప్రార్థనా కూడిక ద్వారా దురాత్మబారి నుండి శారదకు దైవ స్వస్థత, మద్యపాన బానిసత్వం నుండి ఆమె భర్తకు విడుదల.

కొత్తగా ఏర్పడిన ప్రార్థన సెల్స్ మంచిగా జరుగునట్లు, జరగనున్న మీటింగ్స్‌లో దేవుని నడిపింపు కొరకు, చికతలైలో మరియు జంధాడ్ గ్రామాలలో చర్చి నిర్మాణం కొరకు, బ్రెస్ట్ కాన్సర్ నుండి పర్మిళ, పక్షవాతం నుండి ఝువోల బాబా మరియు మన్‌ప్రాంలు స్వస్థత కొరకు. అలాగే సంగీత, రాధాబాయ్ దురాత్మబారి నుండి విడుదల కొరకు, రాధేశ్యాం మద్యపాన అలవాటు నుండి విడుదల కొరకు.

## అత్యంత శక్తివంతుడైన దేవుడు!

మధ్యప్రదేశ్‌లోని నేపానగర్ ఫీల్డ్ గ్రామమైన తుకాయ్ తడ్‌లో గిరిజాబాయి రాంకిషోర్ అనే ఒక స్త్రీ నివసిస్తూ ఉన్నది. గత 12 సంవత్సరాలుగా ఆమె దురాత్మబారిన పడి ఉన్నది. ఆ దురాత్మ ఆమెను మాత్రమే కాకుండా, ఆ కుటుంబం అంతటిని ఇబ్బందిపెడుతూ ఉండేది. రెండు సంవత్సరాల క్రితం, వారి 9 ఏండ్ల బాలుడు ఒక వంతెన వద్ద ఆడుకుంటుండగా, ఆ దురాత్మ అతడిని నీళ్లలోకి తోసివేసింది. గిరిజా బాయిలో ఉన్న ఆ దురాత్మ -ఈ కుటుంబం అంతటినీ నాశనం చేసిన తర్వాతే ఈమెను విడిచిపోతానని హెచ్చరిస్తూ ఉండేది. వారి కుమారుడిని సైతం తానే చంపానని ప్రకటించింది. ఆ కుటుంబ సభ్యులందరూ ఎంతో భయంతో జీవితాన్ని గడుపుతూ ఉండేవారు. వారి బంధువులు కొంతమంది వారికి యేసుక్రీస్తు గురించి తెలియజేశారు. జూన్ నెల 12న, తుకాయ్ తడ్ సంఘ ప్రార్థనకు గిరిజా బాయ్‌ని తీసుకురావడం జరిగింది. విశ్వాసులందరూ ఆమె కొరకు ప్రార్థించారు. ఆ సమయంలోనే ఆమెకు, ఆమె కుటుంబానికి దురాత్మ బంధకాలు నుండి విడుదల కలిగింది. దేవునికి స్తోత్రం! ఇప్పుడు ఆ కుటుంబమంతా యేసును ఆరాధిస్తున్నారు. ఆ కుటుంబమంతా క్రీస్తులో ఎదుగున్నట్లు ప్రార్థన చేయండి. హల్లెలూయ!

**13**
**AUGUST**
**శనివారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి జ్ఞానశేఖరి జాన్ డేవిడ్, అశోక్ నాయక్

# ధూల్కోట్

## జుబరాజ్ బర్దన్ & షీబా

4 గ్రామాలకు సువార్త. 11 కొత్త నిబంధనలను పంచాం. దైవ కృపతో- పిల్లల కూడికలను, రాత్రి కూడికలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాము. 6వ నెల గర్భిణిగా ఉంటూ, రక్తస్రావంతో బాధపడుతున్న కరీనా కొరకు విశ్వాసులందరూ ఉపవాస ఉండి ప్రార్థించగా, దైవ స్వస్థత కలిగింది. ఉపవాస ప్రార్థన ద్వారా మనీష్‌కు మూర్ఛవ్యాధి నుండి స్వస్థత. కనామింగ్‌ను విష సర్పం కాటువేయగా, అతనికి వాంతులు తల తిరగడం సంభవించింది. ప్రార్థన ద్వారా స్వస్థత చేకూరింది. ఐదు సంవత్సరాలుగా దురాత్మబారిన పడి పిచ్చివాడు తిరుగుతూ, బంధించబడి ఉన్న బసాలి గ్రామస్థుడైన-నాన్లకు దైవ స్వస్థత.

వివిధ కారణాల వలన ఆగిపోయిన- గడి, చమేలీ, కలి కిరాద్, భౌతి, సింధ్ ఖేడ, రేణ్క, జెట్లీ, బిలోది, అంబా కాలనీలలోని వివిధ పరిచర్యా కార్యక్రమాల కొరకు. మన పరిచర్యలోని విశ్వాసులను వేరు చేయాలని చూస్తున్న మన మాజీ స్థానిక సువార్తికుని మారు మనస్సు కొరకు. గౌతీ సంఘం ఆరాధన పునః ప్రారంభం అవుటకు. తాంత్రిక పూజలు నిర్వహిస్తున్న రాగాభాయ్ - జుగ్లీ బాయి, ధన్ సింగ్ - కాలూమాతల మారుమనస్సు కొరకు. దురాత్మలబారి నుండి చోటిభాయ్, అమల్యాపాన్, దేహ్ మన్య, పిపల్యాల విడుదల కొరకు. మానసికరుగ్మత కారణంగా తన బిడ్డకు సైతం పాలు ఇవ్వలేకపోతున్న చిన్న వయ-స్సులోని బాలింత లుడీబాయ్ స్వస్థత కొరకు. మన సంఘ పెద్ద సుబా సింగ్‌కు, భయాల నుండి విడుదల కలగాలని.

## దేవుడే గొప్ప వైద్యుడు, స్వస్థపరచువాడు!

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సంసి మిషన్ ఫీల్డ్ గ్రామమైన గీతాల్‌పూర్‌లో రూప్‌లాల్ అనే అవిశ్వాసి నివసిస్తూ ఉన్నాడు. అతని ఎడమ చేయికి ఇన్ఫెక్షన్ సోకి ఎంతో బాధను అనుభవించేవాడు. ఆ చేతి నుండి చీము వస్తూ , వాచి ఉండేది. ఎటువంటి చికిత్సా అతనికి స్వస్థతను ఇవ్వలేదు. అతని తల్లిదండ్రులు మన ఔట్రీచ్ బృందాన్ని ప్రార్థనకై ఆహ్వానించారు. మన ఔట్రీచ్ బృందం వారు అతని కొరకు ప్రార్థించి, నూనె రాయగా ఆ రోజే రూప్‌లాల్‌కు స్వస్థత కలిగింది. ఇప్పుడు వారు, యేసు ప్రేమను తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు.

**14**
**AUGUST**
**ఆదివారం**

## పుట్టిన రోజు

చార్లెస్ చెల్లకుమార్, ధృబరాజ్ బెబర్త, శ్రీమతి సోఫియ డానియేల్ రాజమణి

## బీహార్

### రాణిగంజ్

### జాన్ & సెలీనా జాయ్స్

మహిషి, ధైవ్పైనలలో ప్రారంభమైన ఆరాధన. గోవిందాపూర్‌లో రాత్రి కూడికలు నిర్వహిస్తున్నాము. 5 గ్రామాలలో ఫాలో పరిచర్య జరిగింది. అంతుచిక్కని వ్యాధి నుండి పరదేశి బింటుకు దైవ స్వస్థత.

నూతన విశ్వాసియైన పూజా దేవి స్వచ్ఛందంగా భేతాయి గ్రామంలో సువార్త పరిచర్య చేస్తూ ఉన్నది. అనేకమంది సువార్తకు స్పందిస్తున్నారు. గోవిందా పూర్‌లోని రాత్రి కూడికలకు హాజరవుతున్న మూడు కుటుంబాల వారు క్రీస్తును బహిరంగంగా అంగీకరించుటకు. బిజయ్ మహాతో స్థల వివాదం శాంతియుతంగా పరిష్కారం అవుటకు. పడవలలో కోషు నదిని దాటుతూ పరిచర్య చేస్తున్న మిషనరీలు సువార్తికుల కొరకు. మన ఔట్రీచ్ పరిచర్యకు ఎంతో సహాయకరంగా ఉంటున్న దీప్ నారాయణ, మిథిలేష్ ఆత్మీయ ఎదుగుదల కొరకు.

## నీతిమంతులు, ఏడుసార్లు పడిపోయినా, తిరిగి లేస్తారు!

మహారాష్ట్రలోని జిమ్మలఘట్ట ఫీల్డ్ గ్రామమైన పేర్కబట్టిలో సునీత మాధవి అనే విశ్వాసి జీవిస్తూ ఉన్నది. ఆమె మదియా గోండు తెగకు చెందినది. ఆమె, కుటుంబ సమేతంగా విశ్వాసంలో కొనసాగుతూ ఉన్నది. క్రీస్తును అంగీకరించముందు, ఆమె మద్యం సేవించేది. అయితే, రక్షణ పొందిన తర్వాత అలా చేయకూడదు అని తెలుసుకున్నది. ఆ తరువాత కుటుంబమంతా మద్యపానం సేవనం, పొగ తాగటం వంటి దురలవాట్లను వదిలివేశారు. ఒకరోజు ఆమె సన్నిహితులు, మద్యపాన సేవనానికై ఆమెను బలవంతం చేయడంతో, ఆమె మద్యపానాన్ని సేవించింది. అయితే కుటుంబసభ్యులు అప్పటికే మద్యపాన సేవనం గురించి ఆమెను గట్టిగా మందలించి ఉండడంతో, ఆమె వారు ఏమైనా అంటారేమోనని విషాన్ని తాగింది. దానితో ఆమె స్పృహ కోల్పోయింది. ఆమెను జిమ్మలఘట్ట ఆసుపత్రికి తరలించారు. ఆమె సోదరుడు ఈ విషయాన్ని మన మిషనరీకి తెలియజేయగా, ఈ విషయం గురించి మన మిషనరీ మన క్రైస్తవ డాక్టర్ గారికి ఫోన్ చేశారు. దానితో ఆయన అందుకు తగిన చికిత్సను అందించారు. ఆమెకు మెరుగైన చికిత్స కోసం అహెరి తాలూకా ఆసుపత్రికి వెళ్ళమన్నారు. అయితే, వారు అక్కడికి వెళ్ళక మన మిషనరీని ప్రార్థించమని కోరారు. దానితో మన మిషనరీ ఇతర విశ్వాసులు, ఆ రాత్రి అంతా ఆమె కొరకు ప్రార్థించగా, దేవుడు ఆమెను పూర్తిగా స్వస్థ పరిచారు. దేవునికి స్తోత్రం.

**15 AUGUST**
**సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి హెప్సిబ ఆల్బర్ట్, శ్రీమతి మగ్దలేనె గ్రేస్ ఐజక్, శ్రీమతి దులంతి రియాంగ్ నెబ సింగ్

## జార్ఖండ్
# తూర్పు ప్రాంతీయాభివృద్ధి

### జాన్సన్ రాజాదుర్రై & వినోదిని జాన్సన్

పలు విధాల అనారోగ్యాలు, పురుగు- పుట్రల బారి నుండి సిడిసిలోని పిల్లలకు దేవుని కాపుదల. ఈ సంవత్సరం 16 గ్రామాలలో పిల్లలకు అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించగలిగాం. 28 మంది యవ్వనస్థులకు అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాం.

16 గ్రామాలలో నిర్వహిస్తున్న అక్షరాస్యతా కార్యక్రమంలోని రెండవ విడత విద్యార్థుల ఎంపిక విజయవంతం అవుటకు. యవ్వనస్థులు- లేఖనాలను, స్తుతి కీర్తనలను చదివి అర్థం చేసుకోవాలనే మన ముఖ్య ఉద్దేశ్యాన్ని దేవుడు ఆశీర్వదించుటకు. రానున్న 10 నెలలలో విద్యార్థులందరూ- మాల్టో, ఇంగ్లీషు, హిందీ భాషలలో కేజీ -మొదటి తరగతుల స్థాయిని అందుకోగలుగుటకు. రానున్న 3 సంవత్సరాలలో ఈ అక్షరాస్యతా కార్యక్రమం ద్వారా 3000 మంది పిల్లలు ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తి చేయుగలుగుటకు. మద్యపాన బానిసత్వం విడుదల కొరకు తగిన కార్యక్రమాలు అమలు చేయగలుగుటకు. జీవనోపాధి నిమిత్తం- వెదురు బొంగు పంటల శిక్షణ, ఇతర పంటల పెంపకంలో మెళకువలను శిక్షణ, 10వ తరగతి పూర్తి చేసుకున్న 77 మంది పిల్లలకు వివిధ కార్యక్రమాలలో శిక్షణ, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న 12వ తరగతి పాస్ అయిన మాల్టో యువతకు శిక్షణలలో దైవ సహాయం కొరకు. తమ తమ భర్తలను కోల్పోయిన 2000 మంది మాల్టో స్త్రీల జీవనోపాధి నిమిత్తం మేకలు, పందులు, ఇతర పశువుల పెంపకంలో సహాయ సహకారాలు చక్కగా అందించగలుగుటకు. 600 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించుటకు అవసరమైన సామాగ్రిని, సిబ్బందిని, దేవుడు ఇచ్చునట్లు. ప్రభుత్వం అందజేస్తున్న సహకార అభివృద్ధి సహాయాలను రాజ్ మహల్ పహాడియా వికాస సమితి వారు నిజాయితీగా ఉపయోగించుటకు. వ్యవసాయ అభ్యాస పుస్తకాలు, బ్యానర్లు, వీడియోలు, ఇతర ఫాలోఅప్ రచనా వనరులు వంటి వాటిని మాల్టో భాషలో అందించగలుగుటకు. రాజ్ మహల్ కొండ ప్రాంతాలలో నివసిస్తున్న మాల్టో ప్రజల జీవనాభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలకు దైవసహాయం అవసరత. చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేస్తున్న- పంటల, పశువుల వస్తు సామాగ్రి ఉత్పత్తి, అమ్మకాలలో దైవాశీస్సుల అవసరత. నీటి యాజమాన్యం, పంట పొలాల అభివృద్ధి, మంచినీటి ప్రాజెక్టులు వంటి సహజ వనరుల అభివృద్ధి విషయంలో మన విశ్వాసులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందునట్లు.

16
AUGUST
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి మేరి సెబాస్టియన్
మండ్రో

## మిర్జియా కిస్కు & సెలీనా హన్సడ

8 గ్రామాలకు సువార్త. క్రీస్తుమందలో చేరి న ఆరుగురు విశ్వాసులు. 16 ప్రదేశాలలో రాత్రి కూడికల నిర్వహణ. సంఘ పెద్దలకు, యువ్వనస్థులకు, చిన్న పిల్లలకు, ఇతర చిరు సమూహాలకు నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు ఎటువంటి అవరోధాలూ ఏర్పడకుండా కొనసాగుతున్నాయి. దావుద్ మరయ్యి తన ఇంటిలో నిర్వహించిన సువార్త కూడికకు అనేకమంది అవిశ్వాసులను ఆహ్వానించి సువార్త వినిపింపజేశారు. విష సర్పం కాటు నుండి తాలాకూరి బెస్రాకు దైవకాపుదల. హై బిపి వలన క్లిష్ట ప్రసవం అవుతుందనే ఆందోళనతో, రీనా కౌర్‌ను గుంతలమయ రోడ్డులో 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్ళమని సిఫార్సు చేసిన నర్సులు; ప్రార్థన ద్వారా- దైవ సహా-యంతో అదే ఆసుపత్రిలో సుఖ కాన్పు సాధ్యపడింది.

నాటు సారా కాస్తున్న మార్కస్ కుటుంబ రక్షణార్థం. మూడు నెలల క్రితం భార్యను కోల్పోయిన ఒత్తిడి కారణంగా మెదడులో రక్తం గడ్డ కట్టి, మానసికరుగ్మత పాలైన రాజేష్ కొరకు. టిబి, షుగర్ వ్యాధితో బాధపడుతున్న డబ్రా గ్రామ నిర్మల ముర్ము స్వస్థత కొరకు. చెడు సహవాసం, మద్యపానాల నుండి దినేష్ చంద్ర హెమ్రోన్ విడుదల కొరకు.

# లాల్ మరియు

## అమరేంతిరన్ & శ్వేత

క్రీస్తు చెంతకు చేరిన 5గురు. ఆకస్మాత్తుగా పనిచేయుటం ఆగిపోయిన చోటేరాయ్ తుడు చేయి, దైవ స్వస్థత. మన పరిచర్యకు స్వచ్ఛందంగా సహాయం చేస్తున్న ఒక కుటుంబం.

ఈ ఫీల్డ్‌లో మన పరిచర్య పురోగతి సాధించుటకు. ఫిల్ము కార్యక్రమాల ప్రదర్శనకు ఉన్న అవరోధాలు తొలగిపోవుటకు. తిన్నగా నిలబడలేకపోతున్న బబిత తల్లి గారి స్వస్థత కొరకు. తీవ్రమైన బాధాకర పుండు నుండి స్వస్థత పొందిన తలాతుడు, ధైర్యంగా క్రీస్తును అంగీకరించుటకు. 9 నెలలుగా విరిగిపోయిన కాలితో బాధపడుతున్న సంజలి యేసును అంగీకరిస్తుండగా, వ్యతిరేకిస్తున్న ఆమె బంధుమిత్రులు.

17
AUGUST
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

శ్రీమతి గ్రై తియాచింగ్ జంఖోలున్

తీన్ పహార్ భగయ్య

జెబ కుమార్ & పౌన్ లత,

నెహెమ్యా & అనామిక

మసూరియ గ్రామానికి చెందిన నిరంజన్ కల్కో అనే విశ్వాసి, ఈ ఫీల్డ్‌కు చెందిన 3వ సంపూర్ణ కాల మిషనరీగా ఎంపికయ్యారు. మన స్థానిక సువార్తికుడు ఆల్బర్ట్ గుజూర్‌కు హెర్నియా శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. కరోనా కారణంగా విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపివేసిన విద్యార్థులకు తిరిగి అడ్మిషన్ ఇప్పించడంలో దైవ కృప. చర్చి చర్చిని చేరుకోవడానికి తిన్నని దారి లేకపోవడంతో, ఆ సంఘానికి చేరుకోవడానికి విశ్వాసులందరూ చుట్టూ తిరిగి రావాల్సి వచ్చేది. దేవుడు, ఆ స్థలదాత ఆల్బర్ట్ గుజూర్‌కు అతని సోదరునికి ఉన్న వివాదాన్ని తొలగించి, రహదారి నుండి సంఘానికి తిన్నన్ని దారిని ఇచ్చారు. మసూరియ, బతాలా, గురుపత్తి, పైసే గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి ముందుకు వచ్చిన విశ్వాసులు మగతో, మూసాగర్, ముండా, ధన్ తెగలవారు సువార్తకు స్పందిస్తున్నారు.

ఆల్బర్ట్ గుజూర్ త్వరగా కోలుకొని మరింత ఉత్సాహంతో పరిచర్య చేయుటకు. మతాన్ సాగి గ్రామ చర్చి నిర్మాణ పనుల త్వరగా పూర్తయ్యి, మందిర ప్రతిష్ట దైవ మహిమార్థం జరుగుటకు. ఎన్ఎస్ఎం హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు ఇతర పాఠశాలలోని పిల్లలతో పోలిస్తే ఎటువంటి అసమానతలు లేకుండా మంచి విద్య లభించుటకు. తమని తాము సంపూర్ణ కాలపరిచర్యకు అప్పగించుకున్న-రాజేంద్ర గిస్పోట్టా, రవీందర్ గుజూర్, సుఖదేవ్ టిర్కి, రామ్ ఎక్క, రాజేష్ లక్డ, సునీల్ కుమార్‌ల ఆత్మీయ ఎదుగుదలల కొరకు.

## ప్రతి నాలుక, యేసు నామాన్ని ఒప్పుకొనును గాక!

జార్ఖండ్ రాష్ట్రంలోని మంత్రో ఫీల్డ్ గ్రామమైన ఇతహారీలో -దులారి కుమారి, సోనీ కుమారి అనే వారు నివసిస్తున్నారు. వారిరూవురూ ఒక్కసారిగా పిచ్చివారైపోయారు. వారిద్దరినీ ప్రార్థన నిమిత్తం, మన సువార్తికుడు -సంఘ పెద్దల వద్దకు తీసుకురావడం జరిగింది. ప్రార్థనా సమయంలో, "యేసూ మమ్మల్ని స్వస్థపరచు" అని పలకమని మన సువార్తికులు వారిరువునీ కోరారు. వారిలో ఒకరు నోరు మెదపకుండా ఉండిపోయారు, మరొకరు పెద్దగా నవ్వడం ప్రారంభించారు. ఆ తర్వాత మన సువార్తికుడు వారి కొరకు అనేక గంటలు ఎడతెగక ప్రార్థన చేశారు. అప్పటికి వారిరువురూ తమ శక్తి కోల్పోయి, స్పృహ తప్పి పడిపోయారు. స్పృహ పొందిన తర్వాత వారు సాధారణ వ్యక్తులైపోయారు. "యేసు మమ్మల్ని స్వస్థపరచు" అని ఎందుకు మీరు అనలేకపోయారు అన్న ప్రశ్నకు వారు- యేసుప్రభువు అంటే మాకు ఇష్టం లేదు, ఆ పేరు మేము పలకం, అని సమాధానం ఇచ్చారు. ఆ కుటుంబం అంతా యేసునందు విశ్వాసం ఉంచి సంఘానికి రావడం ప్రారంభించారు. దేవుడు నిరంతరం ఈవిధంగానే ఘనత పొందుతూ ఉన్నారు. ఆ కుటుంబం అంతా యేసుక్రీస్తే నిజమైన దేవుడు అని తెలుసుకుని అంగీకరించేలా, దేవుడు తన కృపను చూపును గాక!

18
AUGUST
గురువారం

**పుట్టిన రోజు**
శ్రీమతి గీత కెన్నెత్, శ్రీమతి మెల్బిన్ రెజిని సుందర్, అఖిలేష్ కుమార్, మేరి నెంగ్‌నికిం ఖోంగ్‌సై

# కడువా సంతాలి ఎల్‌టిఐ

## సుందర్ దురై & మెల్బిన్

మన మిషనరీలు గత నెలలో, వివిధ పరిచర్యా కార్యక్రమాల నిమిత్తం ఐదు గ్రామాలను సందర్శించుటలో దైవ కృప. క్రీస్తు మందలో చేరిన ముగ్గురు విశ్వాసులు. 5 బైబిళ్ళను పంచాం. నవసేవ మండలి వారి ద్వారా ఇవ్వబడిన నిత్యవసర సరుకుల పంపిణీ ద్వారా లబ్ధి పొందిన 80 మంది విశ్వాసులు. సువార్త మేళాలో పాల్గొన్న 800 మంది విశ్వాసులు. స్వచ్ఛందంగా 40 వేల రూపాయల కానుకలను సమర్పించారు. విబిఎస్ పరిచర్య ద్వారా 7,000 మంది చిన్నారులకు సువార్త. 2 రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న 250 మంది విశ్వాసులు. వయోజన విద్యా కార్యక్రమంలో చేరిన 72 మంది వయోజనులు. వీరిలో 17 మంది ఎన్నడూ పాఠశాల ముఖాన్ని చూడలేదు. అకస్మాత్తుగా చూపును కోల్పోయిన ప్రేమలత హన్సడక్ ప్రార్థనలు విని, దేవుడు ఆమెకు స్వస్థత అనుగ్రహించారు.

గుండెపోటు కారణంగా మన స్థానిక సువార్తికుని మృతి- కుటుంబ ఆదరణ కొరకు. హెర్నియా సమస్య నుండి మన స్థానిక సువార్తికుడు తిమోతి మాల్టో స్వస్థత కొరకు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న అనేకమంది విశ్వాసుల స్వస్థత కొరకు. ఒక కాలిని కోల్పోయి, కుటుంబ జీవనాధారం కొరకు చిన్న షాపును నడుపుతున్న నూతన విశ్వాసి అనిల్ బస్కీ కొరకు.

# పశ్చిమ బెంగాల్
# హల్దీబరి

## అనిల్ కుమార్ బిసోయి & ఆలిస్

నాలుగు గ్రామాలకు సువార్త.5 గ్రామాలకు ఫాలో పరిచర్య. 30 క్రొత్త నిబంధనలను పంచాం. 3 గ్రామాలలో రాత్రి కూడికల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నది.

రాజ బంశీ తెగవారు క్రీస్తును విశ్వసిస్తున్నారు. అయితే, తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి జంకుతున్నారు. ఫాలోఅప్ పరిచర్య జరుగుతున్న గ్రామాలలోని వారందరూ క్రీస్తును అంగీకరించుటకు. బహు భయంకర బంధకాలలో ఉన్న ఈ ప్రాంత ప్రజలందరికీ విడుదల కలుగుటకు.

**19 AUGUST**
**శుక్రవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి కుమారి సూసమ్మ హరమోహన్,

శ్రీమతి సుష్మిత సమరేంద్ర సింగ్

## ఇతహార్

### అష్టబన్ ఆదిత్య కుమార్ లిమ్మ & మానిని కుమారి

6 గ్రామాలలోని 118 మంది కొత్తవారికి సువార్త. క్రీస్తు చెంతకు చేరిన 14 మంది. 2 క్రొత్త ఆరాధన బృందాలను ప్రారంభించాం. రక్తపు వాంతులు నుండి అంజలి హన్సడక్కు దైవ స్వస్థత. ~~ఈ~~ ఫీల్డులో పరిచర్య చేయుటకు కొత్తగా నియామకం పొందిన- ఒక స్థానిక సువార్తికుడు, ఒక కొత్త మిషనరీ కుటుంబం.

నూతన విశ్వాసులందరూ ఆత్మీయ అభివృద్ధి పొంది, తమ బంధుమిత్రులను క్రీస్తు రక్షణ జ్ఞానంలోనికి తీసుకువచ్చుటకు. పక్షవాతం నుండి బాహాసోరెన్ బూత్‌మర్దిల స్వస్థత కొరకు. మోనిక సోరెన్, శిరు సోరెన్, రంగిల్ సోరెన్, లుగీ ముర్ము, అర్జున్ మారండి, సంజయ్ మరాండీల రక్షణార్థం. సంఘ నాయకుల మధ్య చిరు సమూహ ప్రార్థనలు క్రమబద్ధంగా కొనసాగి, అనేకమందికి మాదిరిగా ఉండుటకు.

## సంసి

### దీప్ రత్న & మితిలేష్

9 గ్రామాలలో సామూహిక అవుట్‌రీచ్ కార్యక్రమ నిర్వహణ. 28 గ్రామాలకు సువార్త. 2 ప్రదేశాలలో కొత్త ప్రార్థన బృందాలను ఏర్పాటు చేశాం. ఒకచోట ప్రార్థనా బృంద పునఃప్రారంభం. విశ్వాసుల కూడిక, చిరు ప్రార్థనా బృందం, సువార్తికుల బైబిల్ పఠనం, యువ్వనస్థుల బైబిల్ పఠనాలను విజయవంతంగా నిర్వహిస్తున్నాము. కనిపించకుండాపోయిన ఝుమ్రి మరాండీ యొక్క నాలుగు మేకలు, ప్రార్థన- దైవ కృప వలన రెండు రోజులకు తిరిగి వచ్చాయి. దైవ కృప వలన, ఏడు సంవత్సరాల ప్రార్థనల అనంతరం-లుపాంగ్ గ్రామం సువార్తకై తెరవబడింది.

జమాల్పూర్ గ్రామస్థులైన శుద్ధ బతుకు మరాండి, తులసి మరాండిలు సువార్తకు స్పందిస్తున్నారు, వారి రక్షణార్థం. వర్షాకాలంలో ఆరు బయట ఆరాధన బహు కష్టంగా ఉండే వరి ప్రాంతంలో, చర్చి నిర్మాణం త్వరగా జరుగుటకు. బీహార్ సరిహద్దులలో ఫిల్మ్ పరిచర్య చేయాలనే ప్రణాళిక విజయవంతం అవుటకు. జితల్‌పూర్ గ్రామ నూతన విశ్వాసియైన సంజలి సోరెన్ ద్వారా ఆరాధనను ప్రారంభించాలి అనే ప్రణాళిక ను దేవుడు ఆశీర్వదించుటకు.

**20 AUGUST**
**శనివారం**

**పుట్టిన రోజు**

ఇశ్రాయేల్ డానియేల్. పి., ఇమ్మానుయేల్ ముర్ము, శ్రీమతి నీరూబెన్ సోమబాయ్

# తపన్

## కింగ్స్లీ లివింగ్స్టన్ & డెల్ఫిన్

ఒక గ్రామానికి అవుట్‌రీచ్ పరిచర్య. రెండు రాత్రికాల కూడికలు, మూడు ఫిల్మ్ కార్యక్రమాలను నిర్వహించాము. విబిఎస్ కార్యక్రమానికి 75 మంది చిన్నారులు పాల్గొన్నారు. ప్రసవ సమయంలో అత్యధిక రక్తస్రావం అయ్యి, మరణాకర పరిస్థితిలో ఉన్న రీనా సోరెన్‌కు దైవ స్వస్థత.

సువార్తకు స్పందిస్తున్న మాలిన్‌తుడు, జెత సోరెన్, సంజిత్ సోరెన్, శిబ్‌లాల్ సోరెన్, సోమ్ సోరెన్, సొనాతన్ తుడు, సుజల్ తుడు, సుధీర్ సోరెన్ అనే నురుల్, నేహంబ, తపన్ గ్రామస్థులు క్రీస్తును బహిరంగంగా అంగీకరించుటకు. బన్‌పదాలు తాత్కాలిక చర్చి నిర్మాణం మొదలవుటకు, నురుల్ గ్రామంలో తాత్కాలిక చర్చి నిర్మాణం పూర్తి అవుటకు. నిర్వహించబోతున్న- ఫిల్మ్ కార్యక్రమం, సామూహిక ఔట్రీచ్ కార్యక్రమం, విశ్వాసుల కూడిక, గృహ దర్శనాలు ఆశీర్వాదకరం అవుటకు. కంటి వాపుతో బాధపడుతున్న దరియుత్ మర్డికి, మూర్ఛవ్యాధితో బాధపడుతున్న రెజీనా మర్డికి, కంటి ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న 12 ఏళ్ళ లోతికా సోరెన్ స్వస్థత కొరకు. దురాత్మల భయంతో బాధపడుతున్న దేబు సోరెన్ విడుదల కొరకు. మహిపూర్ గ్రామం, సువార్తకై తెరవబడుటకు.

# గంగారాంపూర్

## దిహే &చరణి

4 కొత్త గ్రామాలకు అవుట్‌రీచ్ పరిచర్య. క్రీస్తును అంగీకరించిన 12 మంది. 9 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 11 రాత్రికాల కూడికలను నిర్వహించగా, మూడు కుటుంబాల వారు సువార్తకు స్పందించారు. ఆత్మల రక్షణ శిక్షణా కార్యక్రమానికి హాజరైన 26 మంది, వారిలో 20 మంది తమ జీవితాలను క్రీస్తుకు సమర్పించారు.

నూతన విశ్వాసులైన సోము సోరెన్, సెంటు సోరెన్, మోక్లాల్ తుడు కుటుంబాల ఆత్మీయ అభివృద్ధి కొరకు. పానపకూర్ గ్రామంలో తాత్కాలిక చర్చి నిర్మించగలుగుటకు, అక్కడి విశ్వాసులందరూ తమ బంధుమిత్రుల మధ్య సాక్ష్య జీవితం కలిగి జీవించుటకు.

**21 AUGUST**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
ఎమి అనంతి

## అస్సోం
## జునాయ్

### సునీల్ & జాయ్ బెల్ల

5 కొత్త గ్రామాలకు సువార్త. 10 గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించాము. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. పిల్లల కొరకు ప్రత్యేకంగా నిర్వహించిన క్యాంపుకు 40 మంది చిన్నారులు హాజరు. ఒక్కరోజు -నూతన విశ్వాసుల మరియు విశ్వాసుల శిక్షణా కూడికను నిర్వహించాము.

మన పరిచర్యను వ్యతిరేకిస్తున్న రోమా పెగు రక్షణార్థం. సునీల్ కుంభాగ్ కుటుంబ రక్షణార్థం. మద్యపాన బానిసత్వం నుండి మొంగలా పెగు విడుదల కొరకు. దేవుడు, పాపాడోలేను బిడ్డలతో ఆశీర్వదించునట్లు.

## చత్తీస్‌ఘర్
## భైయాతం

### తంగ్బిన్ లియాన్ & వాంగ్తియాన్ చింగ్

రెండు గ్రామాలలోని 10 మందికి సువార్త.2 కొత్త నిబంధనలను పంచాము. నిర్వహించిన ఉపవాస ప్రార్థనకు ఎటువంటి అవరోధాలు కలగలేదు, అనేకమంది సువార్తకు స్పందించారు.

కరెంటు షాక్ వలన రెండు కాళ్లు కాలిపోయిన కుష్మేహ స్వస్థత కొరకు. కరెంటు షాక్ ప్రభావం నుండి అనిల్ కోలుకొనుటకు. దేవుడు, ఫూల్మనియా సోనార్ కుటుంబాన్ని బిడ్డలతో ఆశీర్వదించుటకు. నిర్వహించబోతున్న- ఫిల్మ్ కార్యక్రమాలు, రాత్రి కాల కూడికలు, ఫాలో పరిచర్యలు ఆశీర్వాదకరం అవుటకు.

## ఒడిస్సా
## రాయ్‌రంగ్‌పూర్

### శామ్యూల్ & హవీల

6 గ్రామాలకు సువార్తను అందించగా, 245 మంది క్రొత్తవారు సువార్తను విన్నారు. 14 మంది క్రీస్తును అంగీకరించారు. మంగళ్ సమద్ తన పొలాన్ని దున్నుతూ ఉండగా అకస్మాత్తుగా వచ్చిన ఛాతి నొప్పి, దైవ స్వస్థత. విశ్వాసుల ప్రార్థన ద్వారా బేలోనాయక్‌కు కామెర్ల నుండి దైవ స్వస్థత.

మూడు సంఘాల కొరకు నిర్మించ తలపెట్టిన చర్చి నిర్మాణ పనులు ప్రారంభం అవుటకు మరియు అందుకు సంబంధించిన అనుమతి పత్రాలను వెనువెంటనే పొందగలుగుటకు. బాల్కాసహి గ్రామంలో కొత్తగా ఆరాధన బృందాన్ని ప్రారంభించగలుగుటకు, తద్వారా గ్రామమంతా రక్షణ పొందుటకు. ఆరాధనకు వస్తూ స్వస్థతలు పొందుతున్న వారు క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుటకు. జమున బేతాని భర్త తిరిగి ఆమెతో కలిసి జీవించునట్లు.

**22 AUGUST**

**సోమవారం**

# గుజరాత్

## యల్‌టిఐ - ఫోక్డి

### రూబెన్ రవి & విజయ రాణి

సహ్యాద్రి ప్రాంతం నుండి శిక్షణకై వెళ్లి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 17 మంది సీనియర్ సువార్తికులు. ఫక్డి స్థలం చుట్టూ కంచె వేసే పని పూర్తయ్యింది. వేసవి సెలవు అనంతరం హాస్టల్‌కు తిరిగి వచ్చిన పిల్లలు, కొత్తగా హాస్టల్లో చేరిన పిల్లలు, త్వరగా తమ మనస్సులను స్థిరపరచుకొని, విద్యపై తమ మనస్సులను లగ్నం చేయుటకు.

3 ప్రాంతాలలోని సువార్తికులకు నిర్వహించబోతున్న మూడవ దఫా శిక్షణా కార్యక్రమం ఆశీర్వాదకరం అవుటకు. నీటి కరువుతో ఉన్న ఈ ప్రాంతంలో, దేవుడు మంచి వర్షాలను కురిపించుటకు. సువార్తికుల శిక్షణకై ఎఫ్ఎంపిబి వారి బోధనా వనరులను పుస్తక రూపంలో అచ్చు వేయగలుగుటకు. మన శిక్షణా కేంద్ర వంట నిర్వహణ పనులలో తిరిగి చేరిన -రమేష్ భాయ్, గోమతి బెన్‌లు.

## నస్‌వాడి

### యువనేష్ & ఝాన్సీ

4 గ్రామాలకు కొత్తగా సువార్త. సువార్తకు స్పందిస్తున్న 124 మంది. 10 క్రొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. దైవ కృపతో 7 గ్రామాలలో విబియస్ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించగలిగాము. రాత్రి కాల కూడికలు విశ్వాసులు అందరూ కలిసి ప్రార్థించగా రాకేష్ భాయ్‌కు మోక్ష వ్యాధి నుండి స్వస్థత లభించింది. దైవ కృపతో, ప్రఖ్యాత న్యాయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన కమలేష్ భాయ్.

దుంగ్ర భిల్లు సామాజికాభివృద్ధి కొరకు. దుంగ్ర భిల్లు మధ్య ఉన్న సికిల్ సెల్ రక్త హీనతా వ్యాధి అంతమవుటకు. ఎటువంటి అవరోధాలు లేకుండా, ఖలీదీయ చర్చి నిర్మాణం పూర్తి అవుటకు. జీవనోపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాలలోని వ్యవసాయ పనులకు వెళ్లిన మన విశ్వాసుల ఆత్మీయ, సాక్ష్య జీవితాలు కొరకు.

## బొదేలి

### యేసుబాబు & ఉష

సువార్తకు అనుకూల హృదయాలు గల 37 మందికి సువార్త ప్రకటన. 3 కొత్త నిబంధనలను పంచాము. తాడ్వి తెగ వారి మధ్య విబిఎస్ కార్యక్రమాన్ని నిర్వహించగా, 27 మంది చిన్నారులు పాల్గొన్నారు. క్రీస్తును అంగీకరించిన నీలేష్ భాయ్, అశోక్ భాయ్‌లు. షుగర్ వ్యాధి వలన పక్షవాతం సోకిన సంధ్యకు దైవ స్వస్థత, ఆరాధనకు హాజరవుతున్నారు.

క్రొత్త ఫీల్డులకు చేరిన మిషనరీలు త్వరగా కుదురుకుని, పరిచర్యా పనులను త్వరగా ప్రారంభించుటకు. సువార్తకు స్పందించిన వారందరి రక్షణార్థం. చేతిలో కణితితో బాధపడుతున్న సోనాభాయ్, భుజములో పుండుతో బాధపడుతున్న దినేష్‌భాయ్, గొంతులో కణితితో బాధపడుతున్న ఈశ్వర్‌భాయ్, ఛాతీలో కణితితో బాధపడుతున్న గరల్‌భాయ్ భార్యకు స్వస్థతలు కలుగుటకు. దురాత్మబారి నుండి శైలేష్ భాయ్ విడుదల కొరకు.

## 23 AUGUST
### మంగళవారం

**పుట్టిన రోజు**

రామముని జె.బి.వి. ప్రసాద్, వెంకటేశ్ వడ్డర్,

అశిష్ కుమార్, సుభాసిని ముర్ము

# ధరంపూర్ - ఖేర్గాం

## విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్

6 గ్రామాలకు సువార్త.17 బైబిళ్ళను పంచాం. కుంధియ గ్రామంలో మూడు కుటుంబాలు క్రీస్తును అంగీకరించాయి. ఖేర్గావ్‌లో 10 మంది తమ విశ్వాసాన్ని బహిరంగపరిచారు. ఆది బెన్కు పక్షవాతం నుండి స్వస్థత. దండువెల్ గ్రామంలో ప్రార్థనా బృందాన్ని ఏర్పరిచాము.

సాతర్‌వేరా గ్రామ సర్కార్‌కు నాలుక క్యాన్సర్ నుండి, కడుపులోని సిస్టు నుండి జూలీబెన్ స్వస్థతల కొరకు. దురాత్మబారి నుండి రాశీల బెన్, రీనా బెన్ విడుదల కొరకు. కోబా, మామా, పాచా, పోబి సాతర్వేరా గ్రామాలలో చర్చిలను నిర్మించగలుగుటకు.

# భావనగర్

## అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

కొత్తగా ఈ ఫీల్డ్‌కు వచ్చిన మిషనరీ కుటుంబం దైవ మహిమార్థ పరిచర్యను చేయగలుగుటకు. కోవిడ్-19 పరిస్థితులలో చెల్లాచెదురైపోయిన విశ్వాసులందరినీ కలవడంలో దైవ కృప. ఎటువంటి అవరోధాలూ లేకుండా ఆరాధనకు హాజరవుతున్న అలంగ్ సంఘ విశ్వాసులు.

మన మిషనరీ అద్దెకు ఉంటున్న అద్దె ఇంటిలో ఆరాధన నిర్వహించుటకు ఆ ఇంటి యజమాని అనుమతించుటకు. మన మిషనరీలు కతియావాడి భాషను నేర్చుకోవడంలో దైవ సహాయం కొరకు. జీవనోపాధి నిమిత్తం ఒక కంపెనీలో పని చేస్తున్న దినేష్ భాయ్‌కు అకస్మాత్తుగా కుడికంటిలో దృష్టి సమస్య ఏర్పడింది, స్వస్థత కొరకు. కరోనా కారణంగా చెల్లాచెదురైపోయిన విశ్వాసులందరూ తిరిగి సమకూడుటకు.

## దేవుని ప్రేమా స్పర్శను అనుభవించిన ప్రముఖ వ్యక్తి

ఢిల్లీలోని పత్పార్‌గంజ్ లోని కళ్యాణ్‌పురి ప్రాంతంలో కులదీప్ అనే మంచి పేరు పలుకుబడి ఉన్న వ్యక్తి నివసిస్తున్నాడు. అతని తండ్రియైన కాళీచరణ్ గారు మానసికరుగ్మత గురై, ఇంటిలో వారందరినీ ఎంతో ఇబ్బందిపెడుతుండగా కుటుంబంలో శాంతి కరువైంది. మన సువార్తికుని గురించి తెలుసుకున్న కుల్దీప్, తన స్నేహితుల ద్వారా తన తండ్రి కొరకు ప్రార్థించమని కోరాడు. దాంతో మన మిషనరీ ప్రేమ్ చంద్, అతని కొరకు ఫోనులో ప్రార్థించి, కుటుంబ సభ్యులందరికీ క్రీస్తుపై విశ్వాసముంచమని తెలియజేశారు. ప్రార్థన ముగించిన తర్వాత కాళీ చరణ్ గారికి మానసికరుగ్మత నుంచి విడుదల కలిగింది. ఆ కుటుంబం అంతా ఇప్పుడు యేసు యందు విశ్వాసముంచుతున్నారు .ఆ కుటుంబం అంతా నిజదేవుని తెలుసుకొనుటకై ప్రార్థించం

**24 AUGUST**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

# మోటాపొండ

## శామ్యూల్ సుబ్రమణి & సుశీల

క్రీస్తు మందలో చేరిన 12 మంది. 2 బైబిళ్ళను పంచాం. కత్లి చర్చి నిర్మాణం ప్రారంభమైంది. కత్లి సంఘ సభ్యుల కుటుంబ సమస్యలను తీర్చడానికై లేఖన పరమైన సలహా బృందాన్ని ఏర్పరిచాము. దైవ కృపతో, మన విశ్వాసుల పిల్లలందరూ ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్నారు. ఇంటికి పై కప్పు పై నుండి కిందపడిన రాకేష్ భాయ్‌కు దైవ కాపుదల. హైబిపితో ఐసీయులో చేరిన, మూగ వ్యక్తియైన సులోచనకు దైవ స్వస్థత.

క్రీస్తుని బహిరంగంగా అంగీకరించిన వారందరి ఆత్మీయ అభివృద్ధి కొరకు. బోటింగ్ స్కూల్లో చదువుతున్న పిల్లలందరి ఆత్మీయ అభివృద్ధి కొరకు. మన విశ్వాసులందరి కొరకు మంచి వర్షాలు పడి, మంచి పంటలు పండుటకు. నీట్ పరీక్షలకు సిద్ధపడుతున్న మన విశ్వాసుల పిల్లలందరి కొరకు. బలహీన గుండెతో ఉన్న రేచాబెన్‌కు, హెచ్ఐవితో బాధపడుతున్న స్వప్నకు, మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న తృబాల్ ల స్వస్థతల కొరకు.

# కదోడ్

## రాంసింగ్ భాయ్ & ఊర్మిళా బెన్

3 గ్రామాలకు మొట్టమొదటిసారిగా సువార్త. క్రీస్తును అంగీకరించిన 4 గురు. మద్యపాన బానిసత్వం నుండి రాకేష్ భాయ్‌కు విడుదల.

సువార్తకు స్పందిస్తున్న రాజు భాయ్, రాకేష్ భాయ్‌ల రక్షణార్థం. నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న ఖాదాపూర్ గ్రామ చాంద్ భాయ్ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి చేతన్ భాయ్ విడుదల కొరకు. చదువును మధ్యలో వదిలివేసిన 'పాల్సోద్, సిడిసి' విద్యార్థుల కొరకు. విహాన్ గ్రామంలో చర్చిని నిర్మించడం కొరకు, స్థలం కొనుగోలు చేయ వలసి ఉన్నది.

## మరణకరమైన దెబ్బలు తిన్నాడు, దేవుడు కాపాడారు!

మహారాష్ట్రలోని చోప్డ ఫీల్డు గ్రామమైన తల్నీరులో ప్రశాంతి కోలీ అనే వ్యక్తి నివసిస్తున్నాడు. ప్రశాంత్ పొరుగింటి వారు- గునపం, పారలతో తల మీద బలంగా కొట్టి గాయపరిచారు. తలకు ప్రాణాంతకమైన దెబ్బలు తగలగా, అతను స్పృహ కోల్పోయాడు. ఇదంతా చూసిన అతని కుటుంబ సభ్యులు అతని ప్రాణాలపై ఆశలు వదులుకొని పెద్దగా ఏడుస్తూ, కేకలు వేశారు. ధూలేలోని ఆసుపత్రికి అతడిని తీసుకువెళ్తూ ఉండగా, గ్రామస్తులు అందరూ ఇక అతను చనిపోయాడు అనే అనుకున్నారు. మార్గమధ్యంలో అతని తల్లి - సోదరి కన్నీళ్ళతో అతని కొరకు ప్రార్థించారు. ఒక్కసారిగా అతనికి తన గుండెలపై ఎవరో గట్టిగా కొట్టినట్లు అనిపించడంతో తిరిగి స్పృహ పొందాడు. దేవుడు, అతని తల్లి సోదరిల ప్రార్థనకు సమాధానం ఇచ్చారు. డాక్టర్లు సైతం తమ కళ్ళ ముందు ఉన్న మన విశ్వాసిని చూసి, అతను ఇంకా బ్రతికి ఉండడాన్ని నమ్మలేకపోయారు. గాయాల నుండి చికిత్స పొందిన అతను, రెండు వారాల తరువాత ఇంటికి చేరుకున్నాడు. దేవునికే మహిమ, ఘనత కలుగును గాక!

**25 AUGUST**
**గురువారం**

**పుట్టిన రోజు**
ఎస్తేర్ అబ్రహాం

# దాద్రా నగర్ హవేలీ
# ఖాన్వెల్

## అరుళ్ అసీర్ & సుగుణ

నిర్వహించిన విబిఎస్‌కు వివిధ విశ్వాసాలకు చెందిన 350 మంది చిన్నారులు పాల్గొన్నారు. పొట్టలోని ఇన్ఫెక్షన్ కారణంగా పొట్టంతా ఉబ్బిపోయి అనేక దినాలు ఆహారం భుజించలేకపోయిన లక్ష్మీబెన్‌కు ప్రార్థన ద్వారా దైవ స్వస్థత. ఒత్తిడితో కూడిన మానసికరుగ్మత కారణంగా, నిద్రలేమితో బాధపడుతున్న వసోనా గ్రామ ఉషకు ప్రార్థన ద్వారా దేవుడు మంచి నిద్ర అనుగ్రహించారు. దైవ కృపతో, జెమ్నీ బెన్ కుమారుడు ఇంటికి తిరిగి వచ్చి, కుటుంబ పోషణను చూసుకొనుచుండగా ఆ కుటుంబంలో శాంతి నెలకొన్నది.

14 ఏళ్ల కుమార్తెను కోల్పోయిన రంగీ బెన్ కుటుంబ ఆదరణ కొరకు. గర్భాశయ సమస్యలతో బాధపడుతున్న- సుమన్ బెన్, నిర్మల బెన్‌లకు మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న సంగీత బెన్‌కు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న జశోద, నైనా, నీతాల స్వస్థతల కొరకు. దేవుడు దర్శన్- పార్వతి బెన్‌లను పిల్లలతో ఆశీర్వదించుటకు.

# మహారాష్ట్ర
# జవహర్

## గడ్డం శ్రీనివాసరావు & రాజలక్ష్మి

క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. 2 గ్రామాలకు కొత్తగా సువార్త. 2 కొత్త నిబంధనలను, రెండు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 2 ప్రదేశాలలో విశ్వాసుల రాత్రికాల కూడిక, రాత్రికాల అవుట్‌రీచ్ పరిచర్యలను నిర్వహించాం.

సంఘంలోని యవనస్థులందరూ విబిఎస్‌కు అన్ని విధాలా సహకరించుటకు. కొత్త మిషన్ ఫీల్డ్‌యైన బొయ్సర్‌లో పరిచర్య ఫలాభివృద్ధి చెందుటకు. రీతు, సురేఖ కుటుంబాల రక్షణార్థం. సంఘ పెద్దల, యవ్వనస్థుల, స్త్రీల శిక్షణా కార్యక్రమాలు దైవాశీర్వాదకరం అవుటకు.

**26 AUGUST**
**శుక్రవారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి సిండు కోరహ్ ఎడ్విన్

# ముఖడ

## ఎం. శంకర్ & ఆనంది

4 గ్రామాలకు మొట్టమొదటిసారిగా సువార్త. 5 క్రొత్త నిబంధనలను 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. సవర్ పాద, పవార్ పాద గ్రామాలలో ఆరాధన బృందాలను ఏర్పాటు చేశాం. దురాత్మబారి నుండి అనిత బెన్ కు దైవిక విడుదల, మన విశ్వాసుల కూడికకు హాజరవుతుంది. తీవ్ర అనారోగ్య కారణంగా మరణశయ్యపై పడి ఉన్న గంగు బెన్ కు దైవ స్వస్థత. తప్పుడు వైద్య చికిత్స వలన ఒళ్లంతా సెగగడ్డలతో బాధపడుతున్న అంకుష్‌కు దైవ స్వస్థత.

యవ్వన విశ్వాసులందరూ ఔట్రీచ్ పరిచర్యలో పాల్గొనుటకు. బొంబ్రి పాద గ్రామస్థుల రక్షణార్థం. తప్పుడు అభియోగాల కేసుల నుండి బావు బోయే విడుదల కొరకు. మాంత్రిక పూజల ప్రభావం నుండి దిలీప్ భాయ్ కుటుంబ విడుదల కొరకు. మన సత్సంగ్‌కు హాజరవుతున్న కోలీ తెగకు చెందిన ఒక కుటుంబ రక్షణార్థం.

# ఆశీర్వాద్ హాస్టల్, ఆళ్లపల్లి

## నింగ్రౌజం & లియాన్బియాక్ నేమి

ప్రభుత్వ పరీక్షలలో, మన 10వ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. మధ్య ప్రదేశ్‌లోని ఖండ్వా హాస్టల్ వార్డెన్స్ శిక్షణా కార్యక్రమానికి హాజరైన మన మిషనరీలు.

మన హాస్టల్ పిల్లలందరూ తగిన సమయానికి హాస్టల్‌లో తిరిగి చేరుటకు. ఈ విద్యా సంవత్సరంలో, పిల్లలందరికీ దేవుడు మంచి విద్యను అనుగ్రహించుటకు. ఈ విద్యా సంవత్సరం అంతటా వ్యాధి బాధల నుండి పిల్లలకు దేవుని కాపుదల లభించుటకు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న పిల్లలలో ఎవ్వరూ చదువులను మధ్యలో ఆపివేయకుండా ఉండుటకు.

# ఈతపల్లి

## అరవింద్ వసావే & ఎజు

క్రీస్తును అంగీకరించుటకు 13 మందికి దైవ కృప. 30 బైబిళ్ళను పంచాం. 2 రోజుల ఉపవాస ప్రార్థన, ఒకరోజు సంపూర్ణ రాత్రి ప్రార్థనలను నిర్వహించాము. బైక్ పై నుండి పడిన మన స్థానిక సువార్తికునికి దైవ కాపుదల. క్రీస్తును అంగీకరించిన తర్వాత, గరంజి గ్రామ బంధు హిచామికి పలు వ్యాధుల నుండి స్వస్థత.

మన మిషనరీ, మదియా భాషను త్వరగా నేర్చుకొనుటకు. అనేకమంది క్రీస్తు రక్షణలోనికి వచ్చుటకు. విశ్వాసులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఈ వర్షాకాలంలో విశ్వాసులు అందరికీ వ్యాధి బాధల, వర్షాలు వరదల నుండి దైవకాపుదల లభించుటకు. వ్యవసాయం చేస్తున్న విశ్వాసులు అందరికీ దైవ ఆశీర్వాదం అవసరత.

27
AUGUST
శనివారం

## జమ్మలగట్ట (శిరోంచ)

### శ్రీనివాస్ లాజరస్ & సునీత

3 గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన 12 మంది. 33 కొత్త నిబంధనలను, మూడు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 53 గ్రామాలకు ఫాలోఅప్ పరిచర్య. విశ్వాసులు, 45 చిరు సమూహాలుగా సమకూడుతూ క్రమబద్ధమైన ప్రార్థనను, బైబిల్ పఠనాన్ని చేస్తున్నారు. 6 గ్రామాలలో సామూహిక అవుట్‌రీచ్ పరిచర్య నిర్వహించాము. మాంత్రిక పూజల ప్రభావం నుండి సుమిత్రకు దైవిక విడుదల.

గోండులు, మదియా గోండులు, మాన్య కోయలు, నేతకాని, కోమటులు అనే ప్రజాసమూహాల వారు సామూహికంగా క్రీస్తును అంగీకరించుటకు. దేవుడు- దిలీప్, సంతోష్, యశ్వంత్, వెంకట్టిలను బిడ్డలతో ఆశీర్వదించుటకు. టిబి నుండి సామక్కకు, మానసికరుగ్మత నుండి నందిగావ్ గ్రామ ప్రజ్ఞకు, కిడ్నీ సమస్య నుండి వెంకట్టి తల్లి గారి కి స్వస్థతలు లభించుటకు.

## చోపడా - సంఘ్వి హాస్టల్

### గోపి కృష్ణన్ & మేనగ

నాలుగు గ్రామాలకు సువార్త. క్రీస్తును అంగీకరించిన నలుగురు. 20 క్రొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. మన సువార్తీకరణ పరిచర్యకు స్వచ్ఛందంగా సహకరిస్తున్న లక్ష్మణ్ కళావంతీలు. 5 గ్రామాలలో జీసస్ ఫిల్మును ప్రదర్శించాము. బహుకాలం తర్వాత స్త్రీల కూడిక పునః ప్రారంభం. క్రీస్తుని సొంత రక్షకునిగా అంగీకరించిన 10 మంది. అధర్, కాలూ, దినేష్ అనే గలాంగి గ్రామస్థులు సువార్తకు స్పందిస్తున్నారు.

గలాంగి, గుడ్గావ్, నంజియరావద, సంజ్యాపద,మహాదేవ్ గ్రామాలలో నిర్వహించి తలపెడుతున్న- ఆరాధనలు, సండే స్కూల్‌లు ఆశీర్వాదకరం అవుటకు. నిర్వహించతలపెడుతున్న గుడ్గావ్ భజన కార్యక్రమం, పదసారి రాత్రి కూడిక, అమాలోవా విశ్వాసుల శిక్షణా కార్యక్రమం, కన్యాపద సంఘ పెద్దల శిక్షణా కార్యక్రమం, సంఘ్వి విబిఎస్, యవ్వనస్థుల కూడికలు ఆశీర్వాదకరం అవుటకు.

**28 AUGUST**

**ఆదివారం**

**పుట్టిన రోజు**

ఎడ్వర్డ్ జెబసింగ్. జె.,

శ్రీమతి వసావె సునీత వెచ్య

## కర్ణాటక

## గజేంద్రగడ

### మన్జియానాయక్ & రత్న

దైవ కృపతో, 3 గ్రామాలకు సువార్త. క్రీస్తు మందలో చేరిన ముగ్గురు. 20 క్రొత్త నిబంధనలను, ఐదు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 20 ప్రదేశాలలో ఫాలో పరిచర్య నిర్వహణ. 12 ఉపవాస ప్రార్థనలను, 12 రాత్రి కూడికలను నిర్వహించాము. నూతన విశ్వాసుల కొరకు- ఎల్బుర్గా, గజేంద్రగడలో కూడికల నిర్వహణ. విశ్వాసుల ఆత్మీయాభివృద్ధి కొరకు 6 బైబిల్ పఠన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఛాతీ నొప్పి నుండి మన్నమ్మకు దైవ స్వస్థత.

నిర్వహించబోతున్న కార్యక్రమాలన్నింటికీ దైవ ఆశీర్వాదం అవసరత. గౌరమ్మ- ఈర- య్యలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. అకస్మాత్తుగా కంటిచూపు కోల్పోయిన ఆరు సంవత్సరాల రోహిత్ కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న కేచప్ప హరిజనకు, గర్భాశయ నొప్పితో బాధపడుతున్న మహాదేవికి సంతాన ప్రాప్తి నిమిత్తమైన స్వస్థత లభించుటకు.

## ఆంధ్రప్రదేశ్

## రొడ్డం

### దేవదత్త లిమ్మా & సోనియారాణి

ఒక గ్రామానికి క్రొత్తగా సువార్త. 11 కొత్త నిబంధనలను పంచాం. 5 గ్రామాలలో, మూడు అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించాము. ఈ కార్యక్రమాల ద్వారా 8 కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. ఒక పౌర్ణమి రాత్రి ప్రార్థన, ఒక ఫిల్మ్ కార్యక్రమాన్ని నిర్వహించాము. దురాత్మబారి నుండి నరసమ్మకు విడుదల. మూత్రాశయంలో కణితితో బాధపడుతున్న జయసుధకు ప్రార్థన ద్వారా కొంత స్వస్థత చేకూరింది. బైక్ యాక్సిడెంట్ నుండి మన సువార్తికుని కుటుంబానికి దైవకాపుదల.

ప్రార్థన : రొద్దాం, తురకపట్నం, సానిపల్లి గ్రామాలలో మూడు చర్చిల నిర్మాణార్థం విశ్వాసులే స్థలాన్ని దానం చేయుటకు. తురకపట్నం గ్రామంలో, ఆరాధన నిమిత్తం అద్దె గది లభించుటకు. భారతి కుటుంబ రక్షణార్థం. వెంకట కృష్ణప్ప కుటుంబ విశ్వాస పునరుజ్జీవం కొరకు. గర్భాశయ కణితి నుండి జయసుధకు పూర్తి స్వస్థత లభించుటకు. హృద్రోగ సమస్య నుండి అనిల్ స్వస్థత కొరకు.

29
AUGUST
సోమవారం

# కుప్పం

## పాల్ కుప్పు స్వామి & శైల

క్రీస్తును అంగీకరించిన 7 గురు. మన 10 చర్చిలలో ఎటువంటి అవరోధాలు లేకుండా కొనసాగుతున్న ఆరాధనలు. 6 ప్రదేశాలలో గృహ ప్రార్ధనలను నిర్వహిస్తున్నాము. జీపు బృందం ద్వారా 8 గ్రామాలలో సామూహిక పరిచర్య జరుగుతున్నది. 15 గ్రామాలకు ఫాలోఅప్ పరిచర్య నిర్వహించాము. ఒక గ్రామంలో ఫిల్మ్ పరిచర్య జరిగింది. 8 ప్రదేశాలలో విబిఎస్‌లను నిర్వహించగా, 400 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఒక మిషనరీని స్పాన్సర్ చేయటానికి ముందుకు వచ్చిన మన విశ్వాసి.

నిర్వహించబోతున్న శిక్షణా కార్యక్రమాలు, ఇతర పరిచర్యా కూడికలు ఆశీర్వాదకరం అవుటకు. కరపత్రాలు, ఫిల్మ్ పరిచర్యలు సైతం నిషేధించబడిన గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. మన విశ్వాసులైన - శివన్న, లలిత, చిన్నక్క, అశోక్, రాగిణి, ఆర్ముగం, కవిత, నవనీతమ్మ, మాసిలామణిలు ఆరాధనకు క్రమంగా హాజరవుటకు. కిందపడి తుంటి ఎముకకు గాయమైన విశాలాక్షి స్వస్థత కొరకు. అప్పుల బాధల నుండి వెంకటాచలం రుణ విముక్తుడై ప్రశాంతంగా జీవించుటకు. వెన్నెముక డిస్క్ సమస్య నుండి శాంతి ప్రియ స్వస్థత కొరకు.

## ఇటువంటి విడుదల- ఉపవాసం, ప్రార్థనల వలన మాత్రమే సాధ్యం!

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నేపానగర్ ఫీల్డు గ్రామమైన పలసూరులో జూనాబాయి అనే స్త్రీ నివసిస్తూ ఉంది. ఇప్పుడు ఆమెకు 30 సంవత్సరాలు. ఆమె, గత 15 సంవత్సరాలుగా దురాత్మబారిన పడి ఉన్నది. ఆమెకు 15 సంవత్సరాలు వయసున్నప్పుడు, ఆమెకు ఒక వ్యక్తితో వివాహం చేయ సంకల్పించారు. కొన్ని కారణాల వలన అది సాధ్యపడలేదు. దానితో కోపించిన ఆ వైపు వర్గం వారు, ఆమెపై మంత్ర ప్రయోగం చేసి, ఆమె వివాహ జీవితాన్ని ఇబ్బందుల పాలు చేశారు. దురాత్మబారి నుండి విడుదల పొందడానికై ఆమె కుటుంబ సభ్యులు చేసిన ఏ ప్రయత్నాలూ ఫలించలేదు. జూనాబాయి కుటుంబం గత నెల రోజుల నుండి మన పల సూర్ ప్రార్థనా కూడికలకు హాజరవుతూ ఉన్నది. ఒకరోజు జునాబాయి కొరకు ప్రార్థిస్తూ ఉండగా, మన విశ్వాసులలో ఒకరికి ఒక దర్శనం కలిగింది. ఆ దర్శనంలో, దేవుడు- ఈమెను తన తల్లిదండ్రుల ఇంటి వద్దకు తీసుకువెళ్లి, అక్కడ ఉపవాసం ఉండి ప్రార్థన చేయండి, అని తెలియజేయడం జరిగింది. ఆ విశ్వాసి, జూనాబాయి దంపతుల ను ఆమె తల్లిదండ్రుల ఇంటి వద్దకు తీసుకువెళ్లి, అక్కడ ఉపవాసం ఉండి ప్రార్థించగా, దురాత్మ ఆమెను విడిచి వెళ్ళిపోయింది. దేవునికి స్తోత్రం! హల్లెలూయ.

**30**
**AUGUST**
**మంగళవారం**

# తమిళనాడు ప్రాంతీయ కార్యాలయం

## ఆల్బిన్ & విజయ రాణి

ధర్మపురి తిరువన్నామలై, దేన్కని కొట్టై ప్రాంతాలలో విజయవంతంగా విబి ఎస్ కార్యక్రమాల నిర్వహణ. అనేకమంది పాల్గొన్న, సంఘ పెద్దల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాము. పాము కాటు నుండి జెయకోడికి దైవ కాపుదల. దురాత్మబారి నుండి పూరాణీకి దైవిక విడుదల.

మాలముత్తు, ఆబిల్, ఇంద్రాణి అనే సోమహల్లి విశ్వాసులు గ్రామస్తుల వ్యతిరేకత కారణంగా విశ్వాసంలో జారిపోతున్నారు. నవీన్, అన్నారి, కృష్ణన్, జయరామన్, వల్లి, మురుగన్, మూర్తి, కెనాన్, శాంతలు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచగలుగుటకు. మధు కుటుంబాన్ని దేవుడు బిడ్డతో ఆశీర్వదించుటకు. థైరాయిడ్ సమస్య నుండి సంపూర్ణమ్మ స్వస్థత కొరకు. కాలావి ప్రాంతంలో చర్చిని నిర్మించడానికి స్థలాన్ని కొనగలుగుటకు.

# ఎల్లంపల్లి

## విల్సన్ & జయ

తాడికారణ, ఎల్లంపల్లి సంఘాలలో విబిఎస్‌ల నిర్వహణ ప్రభుత్వ పరీక్షలలో విజయాలు సాధించిన 10, 12వ తరగతి విద్యార్థులు ఒకానొక సమయంలో బైబిల్‌ను చించి పారవేసిన సతీష్ కుమార్ ఇప్పుడు ఆరాధనకు హాజరవుతున్నాడు.

స్విన్ (ప్లీహ) గ్రంథి మార్పిడి చేయించుకున్న సెల్విన్ భార్య, విన్సీల స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి నీలావతి విడుదల కొరకు. మాట్లాడలేకపోతున్న లక్ష్మీకి దేవుడు మాటలను అనుగ్రహించుటకు. కవిత, నిర్మల, ప్రియలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. పాముకాటుకై గత నెల రోజులుగా చికిత్స తీసుకుంటున్న లక్ష్మీ స్వస్థత కొరకు.

## మరణించి - తిరిగి లేచింది

మహారాష్ట్రలోని చోపడా ఫీల్డు గ్రామమైన మహాదేవ్‌లో సవితాబాయి అనే స్త్రీ నివసిస్తూ ఉంది. ఆమెకు గత కొన్ని నెలలుగా ఫిట్స్ వస్తూ ఉండేవి. గత నెలలో ఆమెకు ఫిట్స్ వచ్చి, చనిపోయింది. గ్రామస్తులందరూ ఆమె అంత్యక్రియల కొరకు హాజరయ్యారు. కొంతమంది విశ్వాసులు స్మశానానికి వెళ్లి దహన ఏర్పాట్లు చేయసాగారు. మన విశ్వాసులు ఆమె కొరకు ప్రార్థించగా- దేవుడు, సవితబాయిని తిరిగి బ్రతికించి, కొత్త జీవితాన్ని ఇచ్చాం

**31 AUGUST**
**బుధవారం**
ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు
క్రిస్టోఫర్. పి.జి., బాలాజి యేసుదాసన్. జి., రంజన్ ఖసల

## తిరువల్లూర్

### పాల్ అనంతన్ & శారా జ్యోతి

కాకనకందిగై గ్రామ యవనస్థులు సువార్తకు స్పందిస్తూ, ప్రార్థనకు హాజరవుతున్నారు. దేవుడు, కోరమండల్ సిమెంట్ కంపెనీలో అజిత్‌కు ఉద్యోగం ఇచ్చారు. మన ప్రార్థనలకు అత్యాశక్తితో హాజరై, దైవ వాక్యాన్ని వింటున్న రేవతి భర్త , చిన్ను.

వేణుగోపాలపురంలో ప్రార్థనలకు హాజరవుతున్న చిన్నారులు, యవ్వనస్థుల రక్షణార్థం. కవిత తల్లి గారి రక్షణార్థం. మద్యపాన బానిసత్వం నుండి గాయత్రి, వందన గారి అమ్మమ్మ విడుదల కొరకు. దేవుడు చంద్రమ్మ రోజువారి అవసరాలు తీర్చుటకు.

## కేలమంగళం

### బాలసుబ్రహ్మణియన్ & లూసీనా

క్రీస్తును అంగీకరించిన 4 గురు. నాలుగు కొత్త నిబంధనలను, రెండు సంపూర్ణ బైబిళ్ళను పంచాం. క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న మరో ముగ్గురు. ఎన్ఎస్ఎంలో అడ్మిషన్ పొందిన 6 గురు చిన్నారులు. బిడ్డ అడ్డం తిరిగి, ఆపరేషన్ అవసరమైన క్లిష్ట ప్రసవం నుండి ప్రేమకు దేవుడు సుఖప్రసవాన్ని అనుగ్రహించారు.

కేశాద్రి జయలక్ష్మి, కృష్ణమ్మలకు థైరాయిడ్ నుండి, మూర్ఛవ్యాధి నుండి రాజన్, శివ, మునిరాజు, పాండియన్లకు, విపరీతమైన తల నొప్పి నుండి ఎస్తేరుకు స్వస్థతలు కలుగుటకు. మాట్లాడులేకపోతున్న వెంకటస్వామి కొరకు. లోకేష్, ప్రకాష్, జాషువా కుటుంబాలలో శాంతి నెలకొనుటకు.

### కదల్చబడని విశ్వాసం

పశ్చిమ బెంగాల్‌లోని సంసి మిషన్ ఫీల్డ్ గ్రామమైన 'వారి'లోని విశ్వాసులు- ఇతర క్రైస్తవ సమాజాలు, గ్రామ ప్రజల ద్వారా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గ్రామస్థుల నుండి బహిష్కరణను అనుభవించారు. ఎంతోమంది క్రీస్తును అనుసరిస్తున్నారని, మన సువార్తికుని కుటుంబాన్ని ఆ గ్రామం నుండి తరిమివేయాలని చూశారు. క్రైస్తవ వ్యతిరేక ముఠా వారు, మన సంఘ పెద్దకు చెందిన పందిని అపహరించి, వండుకుని తిన్నారు. ప్రతిదినం వారు ఏదో ఒక సమస్యను తీసుకువచ్చేవారు. అయితే మన సంఘ పెద్ద, విశ్వాసులు- "క్రీస్తును అనుసరించడం నుండి మమ్మల్ని ఏది ఆపలేదు" అని ఎలుగెత్తి చాటారు. మన విశ్వాసులకు ఉన్న గొప్ప విశ్వాసాన్ని బట్టి దేవుని స్తుతిస్తూ, వారి కొరకు ప్రార్థించండి.

# 378 మిషనరీ ఆల్బం

సహోదరుడు జి. సోన్ను సింగ్ గారు, మణిపూర్ రాష్ట్రంలోని చురాచాంద్ పూర్‌లో నివసించే శ్రీమతి మరియు శ్రీ ఖైఖోతాంగ్ అనే క్రైస్తవ దంపతులకు 6వ సంతానంగా -1979 డిసెంబర్ 12న జన్మించారు. సింగ్సన్ ఎంతో అత్యాసక్తితో సంఘ పరిచర్యలో పాల్గొంటూ ఉండేవారు. 10వ తరగతి చదువుతున్నప్పుడే ఆయన యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. 1 యోహాను 3:1 ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడగా, ఆయన క్రీస్తుయేసు యొక్క నిజమైన ,గొప్ప ప్రేమ గురించి తెలుసుకున్నారు. సింగ్సన్ గారు పెరిగి పెద్దవారైన తరువాత, తన స్వరాష్ట్రంలోని ఇవాంజెలికల్ కాలేజ్ ఆఫ్ థియాలజీ అనే బైబిల్ కళాశాలలో చేరి, యం.డివ్‌ను పూర్తి చేశారు. తన విద్యాభ్యాస చివరి దినాన ఆయనకు- “తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుతున్నాను” అనే యోహాను 20:22 వ వచనం వాగ్దానంగా లభించింది. అదే రోజున ఆయన తండ్రి గారు కూడా, నీవు మిషనరీగా భారతదేశ ఇతర భాగాలలో దేవుని పరిచర్య చేయాలి అని తెలియజేయడం యాదృచ్ఛికంగా సంభవించింది. సింగ్సన్ గారిని కొంతకాలం పాటు, సహో. సింగ్సిత్ గారి ఆధ్వర్యంలోని మొబిలైజేషన్ పరిచర్యలో సహాయకునిగా ఉంచడం జరిగింది. ఏప్రిల్ 2006న, ఇంటర్వ్యూకు హాజరైన తరువాత శిక్షణకై నాగపూర్‌కు, ఆ తరువాత ఫీల్డ్ అనుభవం కొరకు హర్యాన జీపు పరిచర్యకు పంపడం జరిగింది. చెన్నైలో జరిగిన రెండవ ఇంటర్వ్యూ తర్వాత, ఫీల్డ్ అనుభవం కొరకు తారాయాన్పాడికి, సువార్త రథం పరిచర్యకు, పెరియామలై, క్రిష్ణగిరి, ధర్మపురి పరిచర్యలకు పంపడం జరిగింది. ఆ తర్వాత శిక్షణకై ఝాన్సీకి పంపడం జరిగింది. పంజాబ్, రాజస్థాన్ హర్యానలలో జీపు బృందలో పరిచర్య చేసిన సింగ్సన్ గారిని, జమ్మూ కాశ్మీర్‌లోని నౌషేరా ఫీల్డుకు మిషనరీ పరిచర్యకై పంపడం జరిగింది.

ఆయన, రెవ.చాంగ్చున్ సింగ్సన్ గారికి 1981 మే 1న నాలుగవ సంతానంగా జన్మించిన సహోదరి తింగ్ నైనెంగ్‌ను 2009 మే 27న వివాహం చేసుకున్నారు. అప్పటికే ఆమె స్థానిక సంఘంలో ఎంత చురుకైన పరిచర్య చేస్తూ ఉండేవారు. అక్కడి స్థానిక సంఘం వారు నిర్వహించిన యువ్వనస్తుల ప్రార్థనా కూడికలో యేసు తన పాపాల కొరకు రక్తాన్ని చిందించి మరణించారని తనకు న్యాయ తీర్పు నుండి విడుదల కలిగించడానికి తిరిగి లేచారని పలికింది. ఆమెకు తన జీవితమంతా దేవుని సేవ చేయాలనే పిలుపును కలిగియుండేది. ఆమె వివాహానికి ముందే యం.డివ్ పట్టాను తీసుకున్నారు. 3 సంవత్సరాలు పాటు బీహార్‌లో మిషనరీగా పరిచర్య చేశారు. 2008లో ఈమె ఎఫ్ఎంపిబి పరిచర్యలో చేరారు.

దంపతులుగా వీరు- జమ్మూ కాశ్మీర్‌లోని పానిలో ఏప్రిల్ 2017 వరకు పరిచర్య చేశారు. ఆ తర్వాత 2015 వరకు జార్ఖండ్‌లోని మాల్టోల మధ్య -సాహిబ్ గంజ్, దోనిబిచకాని, యెహోవా నిస్సీ సిడిసిలలో పరిచర్య చేశారు. అటు పిమ్మట నవంబర్ 2019 వరకు పంథేనిలోని “బ్లెస్సెడ్ బాలిక హాస్టల్”లో పరిచర్య చేశారు. ప్రస్తుతం వీరు జార్ఖండ్‌లోని గొద్ద జిల్లాలోని, బొడవ ప్రాంతంలో ఉన్న జెహోవా జైరే బాలుర హాస్టల్‌లో పరిచర్య చేస్తున్నారు. దేవుడు వీరికి 2021 మార్చి 22న, నెమ్యాంగ్నై అనే కుమార్తెను అనుగ్రహించారు. ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోండి!



**జి. సోన్ను సింగ్ & తింగ్ నైనెంగ్ కుటుంబం**




**On 2022 August**

**12th, 13th, 14th**

**TO STAND IN THE GAP & PRAY FOR OUR NATION**

**ORGANIZED IN MISSION FIELDS, REGIONAL MOBILISATION CENTRES & HEAD QUARTERS**

**FOR THE WELFARE OF OUR NATION & THE REVIVAL OF OUR CHURCHES**

**NOTE:** For further information regarding the places, kindly contact our mobilization centers.

***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***